విద్యావిధానంలో పెద్దమార్పు అవసరమని రాష్ట్రపతి రాజేంద్రబాబు హెచ్చరిక —3 వ పేజీ

ఆంధ్రపత్రిక

హైద్రాబాదులో సివిల్ సప్లయిస్ శాఖకు వచ్చే నెలాఖరుకు ఉద్వాసన —4 వ పేజీ

THE ANDHRA PATRIKA - MADRAS. సంపుటం 41. సంచిక 221 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 15-11-1954 Reg. No.M. 1118 4 పేజీలు వెల 1 అణా

భారతదేశంతో విభేదాల నివృత్తికి పాక్ గవర్నర్ జనరల్ సంసిద్ధత

యూరప్ భద్రతగురించి సమగ్ర సమాలోచనల ఆవశ్యకత

అమెరికాసహా 23 రాజ్యాలకు రష్యా ఆహ్వానం

ఈ నెల 29-న మాస్కోలోగాని, పారిస్‌లోగాని సమావేశం కావాలని సూచన

మాస్కో, నవంబరు 13: యూరపు భద్రతగురించి సమాలోచించటానికి ఈనెల 29 వ తేదీన మాస్కోలోగానీ, పారిస్‌లోగానీ ఒక సమావేశం జరగటం తన అభిమతమనీ అందులో పాల్గొనటం తమ కిష్టమేమో వెంటనే తెలుపవలసిందనీ రష్యా నేడు 23 యూరోపియన్ దేశాలను కోరింది. ఈ సమావేశానికి నవచైనా ఒక పరిశీలకుని పంపటంకూడా హర్షణీయమని అందులో సూచించింది.

పారిస్ ఒప్పందాలవల్ల యూరపు పరిస్థితి చాలా క్లిష్టమయిపోతుందనీ, ఇప్పటికింకా పరిష్కారంకాకుండా వుండిపోయిన యూరోపు సమస్యల, ముఖ్యంగా జర్మనీసమస్య పరిష్కారానికి అవకాశాలు సన్నగిలిపోతివనీ, డిసెంబరులో ఆ ఒప్పందాలను అమోదించటంగురించి కొన్ని యూరోపదేశాలు ఆలోచిందనున్నవి కనుక ఆలోగానే ఈ సమావేశం జరగాలనీ, కాబట్టి దీనిని మరో తేదీకి మార్చటానికి వీలు లేదనీకూడా తెలియచేసింది.

ఈ అంశాలతోగూడిన ఒక శ్రీముఖాన్ని రష్యా ఈదిగువదేశాలకు అందచేసింది: ఫ్రాన్సు, బ్రిటన్, ఆస్ట్రియా, అల్బేనియా, బెల్జియం, బల్గేరియా, హంగరీ, తూర్పుజర్మనీ, నెదర్లాండ్స్, గ్రీసు, డెన్మార్కు, ఐస్‌లాండ్, ఇటలీ, లక్జెంబర్గ్, నార్వే, పోలెండ్, రుమేనియా, టర్కీ, చెకస్లవేకియా, స్వీడన్, స్విట్జర్లాండ్, యుగోస్లావియా, ఫిన్లాండ్, అమెరికా.

తమతో రాజకీయ సంబంధాలు లేని యూరోపియన్ రాజ్యాలను ఈ సమావేశానికి బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలలో ఏదేశమైనా ఆహ్వానించవచ్చునని కూడా రష్యా సూచించింది. పోలెండ్ చెకస్లవేకియాలతో తాము ఇదివరకే సంప్రతించారనీ, సమావేశానికి అనుకూల్యంగా తెలిపాయనీకూడా వెల్లడించింది.

ఈ శ్రీముఖంలో పారిస్ ఒప్పందాలవల్ల పశ్చిమ జర్మనీలో గడచేసుకొన్న అంతిరాతీయ ఒడంబడికలకు విరుద్ధంగా, మళ్ళీ సైనికరాజ్యంగా మారిగలదనీ, నవక హిట్లర్ వాయాంలో పేచిస్టు దురహంకార దురాక్రమణలకు కారకులయిన సేనాపతులే ఈ పైన్యాన్ని మళ్ళీ తీర్చిదిద్దగలరనీ, ఇది ఇతర యూరపురాజ్యాలకు ప్రమాదమనీ కూడా పేర్కొన్నది.

నార్వే, డెన్మార్కులు పారిస్ ఒప్పందాలను అమోదించితే, దానిని రష్యా సైనికమైత్రిగా ఎంచగలదని ఇక్కడి రాజకీయవర్గాల వారన్నారు. ఆ సందర్భంలో రష్యా ఫిన్లాండ్‌తో సంప్రతిస్తుందట.

రష్యాతో యుగోస్లావియా సంబంధాలు

బెల్‌గ్రేడ్, నవంబరు 13: తమతో తిరిగి సంబంధాంధ్యాలు యథాప్రకారం పెట్టుకోవాల్సిందిగా యుగోస్లావియాను రష్యా ఉపాధ్యక్షుడు పబుతోవ్ చేసిన అభ్యర్థన, యుగోస్లావియా ఎడల రష్యా వైఖరిలో వచ్చిన మార్పుకు నిదర్శనమని యుగోస్లావియా విదేశాంగశాఖ ప్రతినిధి వకరు నేడు చెప్పారు. రష్యా ఇటీవలకు అవలంబించిన విధానమే అసలు ఇద్దరిమధ్యా స్నేహం చెడిపోవడానికి కారణమని కూడా ఈయన అన్నాడు.

ఇరువురికీ గల శత్రువులే అసలు యిద్దరి మధ్యా స్నేహం చెడుటానికి కారణమని పబుతోవ్ చేసిన ప్రకటన ప్రసారమైనా 'శత్రువు లెవరో, మిత్రులెవరో నిర్ణయించుకోవాల్సింది యుగోస్లావియా మాత్రమే'నని ఈయన వివరించారు. యు. పి. ఐ.

ఉభయదేశాల సంబంధాలలో నూత్న అధ్యాయం ప్రారంభం కావాలని ఆకాంక్ష

"మీరు నేను" కలిసి అన్ని సమస్యలు పరిష్కరించుకోవచ్చునని నెహ్రూకు సందేశం

లక్నో, నవంబరు 14: భారత - పాకిస్థాన్ దేశాల మధ్య అడ్డుగోడలు నిర్మించుతున్న చిక్కులను విడదీయడంలో తాము, ప్రధాని నెహ్రూ కృతకృత్యులం కాగలమని పాకిస్థాన్ గవర్నరు జనరల్ గులాం మహమ్మద్ నేడు నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలో లక్నోనుంచి పంపిన సందేశంలో తమ ఆశాభావం వెల్లడి చేశారు. ఉభయదేశాల సంబంధాలలో నూత్న అధ్యాయం ప్రారంభం కావాలని ఆకాంక్షిస్తున్నానని గూడా వారు అన్నారు. సందేశ పూర్తిపాఠమిది.

నీ జన్మదినోత్సవ సందర్భంలో నేను లక్నోనుంచి నా హృదయపూర్వకశుభాకాంక్షలు తెలుపుతున్నాను. మనిద్దరికీ చాలా ముఖ్యమైన యీ లక్నో నగరానికి నేనుయీదినం రావడం తటస్థించింది. మీరు దీర్ఘకాలం జీవించాలనీ పరమేశ్వరుడు సదా ఆరోగ్యం సుఖం ప్రసాదించాలనీ ప్రార్థిస్తున్నాను.

భారత పాకిస్థాన్‌లమధ్య అడ్డుగోడలు నిర్మించే అనేక చిక్కుసమస్యలను పరిష్కరించడానికి మనమిద్దరం పూనుకోవాలని నేను హృదయపూర్వకంగా అరాటపడుతున్నాను. నా అభినందనలు స్వీకరించగలరని నేనను."

పై: భారత పాకిస్థాన్‌లమధ్య పరస్పర అనుమానాలు మాయమై ఉభయుల సంబంధాలలో నూతన అధ్యాయం ప్రారంభం కాగలదనీ, గత విషయాలు మరచిపోగలరనీ గులాం మహమ్మద్ తమ సందేశంలో ఆశాభావం వెల్లడించారు.

గులాం మహమ్మద్ నేడు లక్నోకు ప్రత్యేక విమానంలో రాగానే అమానీ విమానాశ్రయంవద్ద ఉత్తరప్రదేశ్ గవర్నరు శ్రీ కె. యం. మున్షీ, ప్రధాన కార్యదర్శి ఎ. ఎన్. ఝా గారు, ఘజన్ఫర్ అలీఖాన్ ప్రభృతులు స్వాగతమిచ్చారు. వారివెంట పాకిస్థాన్ దౌత్యవ్యవహారాలమంత్రి జనరల్ ఇస్కిందర్ గూడా వచ్చారు.

గులాం మహమ్మద్ విమానం దిగగానే శ్రీ మున్షీని కుశలప్రశ్నలడిగారు. యు. పి. గవర్నరు అతిథిగా ఈరాత్రి గులాం మహమ్మద్ వుంటారు. రేపు ఉదయం ఢిల్లీకి వెడుతున్నారు.

కిద్వాయ్ మృతికి శ్రీ గులాం మహమ్మద్ తాము పంపిన సందేశంలో తమ తీవ్ర సంతాపం ప్రకటించారు. కిద్వాయ్ మృతి నెహ్రూకంతకి సంతాపమో తమకూ అంతే సంతాపం కలిగిందనీ, నెహ్రూ తమ కుడిభుజం అనదగినవానిని కోల్పోయారనీ గులాం మహమ్మద్ విచారం వెల్లడించారు.

విలేఖరులతో ప్రసంగం

నెహ్రూతోను, ఆయన తండ్రితోను తమకు లక్నోలో జీవితపర్యంతస్నేహం ప్రారంభమైందనీ యీ స్నేహం ఇడిపోకుండా తానుచూడగలమనీ విలేఖరులతో గులాంమహమ్మద్ చెప్పారు.

"జవహర్‌లాలు మీకెంత విశ్వాసం వున్నదో నాకూ అంత విశ్వాసం వున్నది. సామరస్య ఏర్పడిన కలతలు తొలగిపోయే రోజు రాగలదని విశ్వసిస్తున్నాను. రెండుదేశాలు నుడిపడిపోయాయి కాని ఎవరో ఆ ముడి విప్పేశారని అనుకుంటున్నాను. అయినా భవిష్యత్తుగురించిన నిరాశ నాకు ఎమీలేదు. భారత పాకిస్థాన్ ప్రజలు శాంతియుతంగా జీవించాలనికోరుకుంటున్నారు. వారిలో నాకు విశ్వాసం ఉన్నది. కనుక పరస్పర అనుమానాలు, నిర్వచనాలు, త్వరలో అంతం కాగలవనీ, గతాన్ని మరిచిపోగలమనీ, ఉభయుల సంబంధాలలో నూతనాధ్యాయం ప్రారంభం కాగలదనీ నా ఆశ" అని గులాంమహమ్మద్ వివరించారు.

పిల్లలు [illegible] నెహ్రూకు పుష్పగుచ్ఛాలు సమర్పించారు. యు. పి. ఐ.

"ఎగిరే పళ్లెం"

హెల్సింకీ, నవంబరు 18: ఒక పెంపుడుకాకి ముక్కుకు కట్టిన బ్యాటరీ లైట్ కాంతి చూసి అది ఎగిరేపళ్లెంగా ఇచట భ్రమించారు. చాలామంది భయపడిపోయారు. మామూలు చెట్టు ఎత్తున చీకటిపడే వేళ యిది కన్పించింది. ఇది చెప్పలు కుట్టేవాళ్ళ పెంపుడుకాకి అని తేలింది. రాయిటర్.

అల్జీరియన్ విప్లవకారులతో సంఘర్షణ

ఫ్రెంచిసైనికుల వధ

ఆల్జీర్స్, నవంబరు 14: ఆరిస్ పర్వతప్రాంతంలో నిన్న అల్జీరియన్ విప్లవకారులపై ఫ్రెంచి రక్షకదళాలు జరిపిన దాడులలో ఇద్దరు రక్షకదళాల సభ్యులు, నలుగురు జాతీయవాదులు మృతియయ్యారు.

అల్జీరియా గవర్నరు జనరల్ నిన్న జాతీయవాదుల దాడులకు గురియై తిరిగి విముక్తం చేయబడిన గ్రామాలను చూశాడు. (యు. పి. ఐ.)

నాయకుల అరెస్టు

బొంబాయి, నవంబరు 13: అల్జీర్స్‌లో పోలీసులు ముసిం సోదర సమాజాన్ని స్థాపించగా ఆలోచిస్తున్నట్లు ఆరోపణలు చేసి ముగ్గురు ముస్లిం నాయకులను అరెస్టుచేశారు. ఇందులో ఒక ఆయన మహమ్మద్ సదాన్ (అరబ్బీ ప్రొఫెసరు) రెండో ఆయన బేజోజో అల్జీయర్స్‌నుంచి వెలువడే అరబ్బీ వార పత్రిక డైరెక్టరు; మూడో ఆయన అబ్దుల్ అజీజ్ ఫెల్లా "ఇస్లామతిం" అనే పారిస్ పత్రిక డైరెక్టరు.

కాశ్మీర్‌పైముఖాముఖిచర్చలకు పాకిస్థాన్ సుముఖత

ఇండియాలోని పాకిస్తాన్ హైకమీషనర్ గజ్నఫరాలీఖాన్ ప్రకటన

లక్నో, నవంబరు 13: కాశ్మీర్ సమస్య విషయంలో పాకిస్థాన్ సమితి ముందుకు వెళ్లాలని కాక, నూటి సంప్రతింపులనే కోరుతున్నదని తాము విశ్వసిస్తున్నట్లు భారతదేశంలో పాక్ హైకమీషనర్ రాజా గజ్నఫర్ అలీఖాన్ అన్నారు.

ఈరెండు దేశాల సంబంధ బాంధవ్యాల నివయంలో అనుపరిణామలనీ, ధోరణినీ సంబంధించినంతవరకూ తామిటీవల కరాచీ వెళ్లినప్పుడు తమప్రభుత్వంనుంచి చాలా ప్రోత్సాహం పొందారనీ, అన్నిటికంటే ముఖ్యమయినది ఒకరి యెడల ఇంకొకరి వైఖరిలో మార్పు అనీ, దానికి నిదర్శనాలు కనిపించాయనీకూడా ఆయనవన్నారు.

పాక్ గవర్నర్ జనరల్ గులాం మహమ్మద్ ఈ సమీపంలోని ఒక ముస్లిం పుణ్యక్షేత్ర సందర్శనార్థంరేపు ఇక్కడికి రానున్నారు. వారి రాక సందర్భంలో బలసిన ఏర్పాట్లు చెయ్యటానికి గజ్నఫర్ అల్లి ఇవ్వాళే వచ్చారు. స్థానిక పత్రికా విలేఖరులతో మాటలాడుతూ ఈ అభిప్రాయాలు వెల్లడించారు. డాక్టరు ఖాన్ సాహెబ్ పాక్ కేంద్ర మంత్రిమండలిలో వుండటం ఈరెండు దేశాలమధ్య సఖ్యం పెంపొందటానికి తోడ్పడగలదని తాముఆశిస్తున్నారనీ, ఆయన అభ్యుదయ దృక్పథం కలవారనీ పాకిస్థాన్ ప్రభుత్వపాన్ని, ఈ దేశంలో ప్రజాభిప్రాయాన్ని రూపొందించగలవారి విశ్వాసానికి కూడా మారగన్నవారనీకూడా గజ్నఫర్ అల్లి అన్నారు. పాకిస్థాన్ హోం మంత్రి ఇస్కందర్ మీర్జా కూడా భారతదేశం యెడల పరస్పర భావాలు కలిగి వున్నారనీ, హోం మంత్రి ఇస్కందర్ మీర్జా ఉభయదేశాలమధ్య వర్తక వాణిజ్యాలు పెంపొందటానికి అనువుగా ఉండనీ, త్వరలోనే వ్యాపార పాస్‌పోర్టు బదిలీకను తిరగ్రాసుకోవటం జరగవచ్చుననీ ఆయనన్నారు.

ఖాన్‌సాహెబ్ ఆశాభావం

లాహోర్, నవంబరు 13: భారతదేశంతో పాకిస్థాన్ సంబంధాలు సజావుగా గడగలవని తాము ఆశిస్తున్నట్లు పాకిస్థాన్ కమ్యూనికేషన్లమంత్రి డాక్టర్ ఖాన్ సాహెబ్ ఇవ్వాళే పెషావర్‌లో అన్నారు. తమకూ తమతమ్ముడు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌కూ అభిప్రాయభేదాలు వచ్చినవి నేమాట అబద్ధమని కూడా ఆయన అన్నారు. పాకిస్థాన్ ఆప్ఘనిస్థాన్‌లమధ్య సఖ్యం ఏర్పడగలదనీ తాముఆశిస్తున్నారనీ, ఆయన అభ్యుదయ దృక్పథం కలవారనీ పాకిస్థాన్ ప్రభుత్వపాన్ని, ఈ దేశంలో ప్రజాభిప్రాయాన్ని రూపొందించగలవారి విశ్వాసానికి కూడా మారగన్నవారనీకూడా గజ్నఫర్ అల్లి అన్నారు. పాకిస్థాన్ హోం మంత్రి ఇస్కందర్ మీర్జా కూడా భారతదేశం యెడల పరస్పర భావాలు కలిగి వున్నారనీ, హోం మంత్రి ఇస్కందర్ మీర్జా ఉభయదేశాలమధ్య వర్తక వాణిజ్యాలు పెంపొందటానికి అనువుగా ఉండనీ, త్వరలోనే వ్యాపార పాస్‌పోర్టు బదిలీకను తిరగ్రాసుకోవటం జరగవచ్చునని ఆయనన్నారు.

సామ్యవాద రాజ్యస్థాపన

కాంగ్రెసు లక్ష్యమని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 18: గడచిన పాతిక సైచిలుకు ఏండ్లనుంచీ కూడా కాంగ్రెస్ లక్ష్యం సామ్యవాద రాజ్యం నెలకొల్పటమే నని ప్రధాని నెహ్రూ అన్నారు.

నేడాయన పత్రికా ప్రతినిధులతో జరిపిన గోష్ఠిలో, ఒక విలేఖరి, ఈ మధ్య దేశీయాభివృద్ధి మండలి సమావేశంలో చేసిన ప్రసంగం ప్రస్తావించి, దేశంలో సామ్యవాదరాజ్యం ఏర్పడగలదని మీరు తలుస్తున్నారా అని అడిగాడు. దానికి నెహ్రూ, గత పాతికేండ్లలో కాంగ్రెస్ చేసిన తీర్మానాలు, వేసుకొన్న కార్యక్రమాలు చూస్తే కాంగ్రెస్ లక్ష్యం ఎప్పుడూ అదే నని తెలుస్తుందన్నారు. అయితే ఆ మాటకు సిద్ధాంతరూపకమైన లేక మూర్తమైన అన్వయం, అర్థం ఏమీ లేవన్నారు. మార్పులను శాంతంగా, ప్రజాస్వామికంగా తీసుకు రావటమే కాంగ్రెస్ విధానమని కూడా అన్నారు. ఈ పద్ధతులవల్ల కొంత జాగు జరిగితే జరగవచ్చు కాని, బయోజన వోటింగు వచ్చాక, అంతకు ముందుకంటే ఈ మార్గాన మార్పులు సాధించటానికి అవకాశం ఎక్కువ అయిందన్నారు.

ఆంధ్రమంత్రుల రాజీనామాను నేడే గవర్నర్ ఆమోదించే సూచన

సోమవారం నుంచి అధ్యక్షుని పాలన

[ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి]

కర్నూలు, నవంబరు 14: ఈ నెల 6 వ తేదీన ఆంధ్ర అసెంబ్లీ అవిశ్వాసాన్ని ప్రకటించిన వెంటనే ఆంధ్ర మంత్రిమండలి తిరస్కరం ప్రకాశంగారు సమర్పించిన రాజీనామాను గవర్నరు శ్రీ చందూలాల్ మాథవలాల్ త్రివేది రేపు అంగీకరిస్తారని నిస్సంకోచంగా తెలుస్తున్నది.

నిన్న మంత్రివర్గ సమావేశం పూర్తి కాగానే పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి ఇతర మంత్రులు రేపు ఉదయానికి ఇక్కడికి తిరిగి వస్తారు. రేపు ఉదయం 9 గంటలకు ఆంధ్ర గవర్నరు పత్రికా విలేఖరుల గోష్ఠి జరుపుతున్నారు. అప్పుడే రాష్ట్రపరిపాలన సమస్య రాష్ట్రపతి ఉత్తరువు అనుసరించి తాను స్వీకరించినట్లు వెల్లడి అవవచ్చును. అంతకు ముందు అధ్యక్షుని ఉత్తరువు అసాధారణ గెజెట్ ద్వారా వెల్లడి కావచ్చును.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఓ. పుల్లారెడ్డిగారు మంగళవారం రాజభవనంలో గవర్నరును చూచారు. రేపటి నుంచీ అమలుకు రానున్న రాష్ట్రపరిపాలన వ్యవహారాలను వీరు చర్చించినట్లు తెలుస్తున్నది. రాష్ట్రపతి ఉత్తరువులను చేకూ ఆంధ్ర గవర్నరుకు అందినట్లు భావింపబడుచున్నది. మంత్రులందరూ రేపు ఎట్లుండేలో ఇక్కడ నుంచి వెళ్లిపోవచ్చును.

ప్రధాన కార్యదర్శితో గవర్నరు సమాలోచన

కర్నూలు, నవంబరు 14: గవర్నరు శ్రీ ఎమ్. చెంచయ్యగారిని వేరి మంత్రి శ్రీ ఓ. పుల్లారెడ్డిగారు కలుసుకొన్నారు.

రేపు ప్రకటించబడుతుందని భావించబడుతున్న రాష్ట్రపతి పరిపాలన విషయం వారుభయులు చర్చించి ఉంటారని అనుకుంటున్నారు.

విదేశీసారాల దిగుమతి స్వేచ్ఛ: మంత్రివర్గ నిర్ణయంపట్ల ఆశ్చర్యం

రాజధాని వర్గాల అభిప్రాయం

కర్నూలు, నవంబరు 13: విదాంతంగా పరిణమించిన మద్యనిషేధం విషయంలో, వైద్యుల సర్టిఫికెట్టులు (మెడికల్ సర్టిఫికెటులు) లేకుండా విదేశీ మద్యములకు అనుమతులు ఇవ్వటానికి వీలుగా మద్యనిషేధ చట్ట నిబంధనలు సవరించటానికి రాష్ట్రమంత్రివర్గం నిర్ణయించిందని వెలువడిన వార్త రాజధానిలో ఆశ్చర్యాన్ని కలిగించింది.

సర్కార్, పెల్లం ఉత్పత్తి చేయటానికి వీలుగా 'తీపికల్లు'ను తీయటానికి పంచాయతీ బోర్డులు అనుమతించబడతాయనీ, వీటి ఉత్పత్తికిగాను ఈత, తాటిచెట్లనుంచి 'నీరా' తీసి కల్లు, తీయటానికి వీలుగా గ్రామీణ సహకార సంఘాలు ఏర్పరచ బడతాయనీ విశ్వసనీయ వర్గాలద్వారా తెలియవచ్చింది. ఈ విషయాలలో కూడా మంత్రివర్గ సమావేశం నిర్ణయాలు చేసిందని తెలియవచ్చింది.

శాసనసభ రద్దుచేస్తూ, రాష్ట్రపతి పరిపాలన ప్రవేశపెడుతూ ఉత్తర్వు వెలువడే సందర్భంలో, మంత్రివర్గ ఆఖరి సమావేశంగా భావించబడుతున్న సమావేశంలో ఈనిర్ణయం తీసుకోవటం జరిగింది.

ఈ నిర్ణయానంతర పరిస్థితికి సంబంధించిన వ్యాయశాస్త్ర అంశాలనుగురించిన అధికారవ్యాఖ్య ఏమీ లభ్యం కాలేదు. చాలామంది మంత్రులు వివిధ ప్రాంతాలకు నిష్క్రమించారు. జనరల్ ఎన్నికలకు తయారుకావటానికి వీలుగా ప్రతిపక్ష నాయకులు ఇదివరకే తమ తమ వ్యవస్థానాలకు వెళ్లారు.

దీనికి సంబంధించిన నిబంధనలను సవరించే అధికారం కార్యనిర్వాహక అధికారులకు ఉంటుందని కొందరు వాదిస్తుండగా, రాష్ట్రపతి ఉన్నతాధికారులు ఈ నిర్ణయాన్ని అనుసరించటానికి శాసన సవరణ అవసరమని మాత్రం నొక్కగలిగారు. అయితే, మంత్రివర్గం చేసిన నిర్ణయానికి సంబంధించి వెలువడిన వార్తపై రాజకీయవర్గాలు ఆశ్చర్యాన్ని వెలిబుచ్చాయి.

అసెంబ్లీలో అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంలో కాంగ్రెసుపార్టీ నాయకులు, ఉప ముఖ్యమంత్రిఅయిన

(3 వ పేజీ చూడుడు)

రాష్ట్రవ్యాప్తంగా 'నీరా'కు అనుమతించాలని గత ఏప్రిల్ ప్రారంభంలో మంత్రివరం తీసుకున్న నిర్ణయాన్ని బలపర్చటమే తిరిగి 'నీరా' విషయంలో చేసిన నిర్ణయమని చెప్పబడుతోంది.

మంత్రివర్గ నిర్ణయం

ప్రకాశం మంత్రివర్గం ఇవాళ ఇక్కడ ఆఖరుసారి సమావేశమైంది. వారంక్రిందట అసెంబ్లీలో విశ్వాసాన్ని కోల్పోవటానికి కారణభూతమైన మద్యనిషేధ విధానాన్ని సడలించటానికే మంత్రివర్గం యీ నిర్ణయం చేసిందని విశ్వసనీయ వర్గాలద్వారా తెలియవచ్చింది.

ఉప ముఖ్యమంత్రి నీలం సంజీవ రెడ్డిగారు సమావేశానంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఇది ఆఖరు సమావేశం కావటంవల్ల, ఒకరి పద్ద ఒకరు శెలవు పుచ్చుకోవటం జరిగిందన్నారు.

13 నెలల మంత్రివర్గం నవంబరు 6 వ తేదీన రామమూర్తి కమిటి నివేదిక అనులు విషయంలో ఒక ఓటు తేడాతో ఓడించబడింది. మద్యనిషేధాన్ని రద్దుచేయాలని నివేదిక పేర్కొన్నది. మెడికల్ సర్టిఫికెట్లు లేకుండా, విదేశీ మద్యపానీయాలకు అనుమతులు ఇవ్వవలసినదనీ సూచించింది. ప్రభుత్వం నివేదికాంశాలను అమలుపరచ నిరాకరించింది. ఓటమి పొందింది. మర్నాడే ముఖ్యమంత్రి టి. ప్రకాశంగారు రాజీనామాను సమర్పించటం, గవర్నరు ఆయనను 'కొంతకాలం' పాటు ఉండమని కోరటం జరిగింది.

ఈనాటి నిర్ణయంలో మద్యనిషేధ శాసన సవరణ ఉండదనీ ఉన్నదని రాజ్యాంగపతిత్రులు భావిస్తున్నారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇటువంటి నిర్ణయం అనులకు మద్య నిషేధ శాసన సవరణ అవసరమని మాత్రం నొక్కగలిగారు. అయితే, మంత్రివర్గం చేసిన నిర్ణయానికి సంబంధించి వెలువడిన వార్తపై రాజకీయవర్గాలు ఆశ్చర్యాన్ని వెలిబుచ్చలేదు.

(3 వ పేజీ చూడుడు)

ఐక్యప్రజా ఉద్యమం కృషికర్లోక్ పార్టీలతో ఎన్నికల పొత్తుకు ప్రజా సోషలిస్టుల ప్రయత్నం

డిసెంబరులో మూడుపార్టీల సమావేశం

హైద్రాబాదు, నవంబరు 13: కృషీకార్ లోక్ పార్టీ, ఐక్య ప్రజా ఉద్యమంలతో ఒక అమోదకరమైన కనీస కార్యక్రమ ప్రాతిపదికగా ఎన్నికల ఒడంబడికకు గల అవకాశాలను గురించి ఆంధ్ర ప్రజాసోషలిస్టు పార్టీ పరిశోధిస్తుందని, ఆంధ్ర ప్రజాసోషలిస్టు పార్టీ సంయుక్త కార్యదర్శి దక్షిణామూర్తి గారు ఇవాళ యిక్కడి పత్రికా ప్రతినిధులకు వెల్లడించారు

కనీస కార్యక్రమాన్ని రూపొందించటానికి వీలుగా ప్రజాసోషలిస్టు, కృషీకార్ లోక్, ఐక్య ప్రజాఉద్యమం పార్టీల ప్రతినిధులు డిసెంబరులో లాంఛనప్రాయంగా సమావేశ మవుతారని కూడా శ్రీ దక్షిణామూర్తి చెప్పారు.

ఇదివరకు కమ్యూనిస్టులుగా ఉండి, పార్టీనుంచి బయటకు వచ్చినవారు, నాయకత్వ అభిలాషులంగల వ్యక్తులు కలిసి ఐక్య ప్రజా ఉద్యమాన్ని ఇటీవల ఏర్పరించిన సంగతి పాఠకులకు తెలిసేవుంటుంది.

ప్రజాసోషలిస్టుపార్టీ ఆంధ్రలో జరగనున్న ఎన్నికలలో అటు కాంగ్రెసుతోకానీ, ఇటు కమ్యూనిస్టులతోకాని ఎట్టి పొత్తు పెట్టుకోకపోవటమే కాకుండా, పై పెచ్చు ఆ రెండు పార్టీలను పూర్తిగా ఎన్నికలలో ఎదుర్కొంటుందని అన్నారు. ప్రజాసోషలిస్టు, కృషీకార్ లోక్, ఐక్య ప్రజాఉద్యమం పార్టీలు ఎన్నికలలో ఎస్కువ అభ్యర్థులను నిలబెడుతూ తగ్గిస్థానాని, తద్వారా కొంత

(3 వ పేజీ చూడుడు)

ఇవి ఇప్పుడు వృధాకావు

1. కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ గారి
అమృతపల్లి కషాయ
పాండువు, సాధారణ బలహీనత, జ్వరరోగము, కీళ్లనొప్పులు, గ్రంధుల వాపు, చిరుము మొదలు దుష్ట సంబంధం అన్నవి పోగొట్టి, శక్తికి మూలపక్తి నిస్తుంది. సీసా (8 ఔ.) 1 టికి వెల రు. 2-4-0.

2. కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ గారి
కసూర్తి-కల్ప రసాయన
గుండెకు బలాన్ని యిచ్చే గొప్ప టానిక్. భయంకరమైన గుండె జబ్బులు (గుండె మునుకించుకొనుట, నాడీస్పందనం మందగించుట) అనగా నీరసం, పైత్యాయిడ్, అకస్మాత్తుగా కలిగిన ప్రమాదకర పరిస్థితులకు అద్భుతమైన పనిచేయును. సీసా వెల రు. 1-8-0.

3. కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ గారి
ప్రసూతారిష్ట
గర్భిణులకు, ప్రసవానంతరం కోలుకొనుచున్న స్త్రీలకు పుష్టి నిచ్చు పాటిలేని టానిక్. సుఖప్రసవము, ప్రసవమైన తర్వాత త్వరితంగా ఆరోగ్యము కలిగించును. 4 రోజుల సీసా రు. 1-8-0 6 రోజుల సీసా రు. 2-12-0.

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ, లిమిటెడ్.
నెం. 6 & 13, లాయిడ్ ఇన్‌ఫ్లూయెంజా రోడ్, కలకత్తా-1.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము

హైదరాబాదు

1955 జనవరి 1-వ తేదీ నుండి ఫిబ్రవరి 10-వ తేదీ వరకు

హైదరాబాదు ప్రభుత్వము

యాజమాన్యమున జరుపబడును.

ప్రాస్పెక్టస్‌కు ఇతర వివరములకు వ్రాయండి.

ఆల్‌ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్

మకోరాం జాహీ రోడ్. ఫోన్: 4558 | హైదరాబాదు (దక్కన్) తంతి: "EXHIBITION"

మీ

అగ్ని, నౌకా, ప్రమాద

బీమాలకు

PANDYAN INSURANCE COMPANY LIMITED

మీకు అవసరము

అర్హులు రు. 1 కోటికి పైగా గలవు.

హెడ్ ఆఫీసు: పాండ్యాకో బిల్డింగు, మధుర.

బ్రాంచీలు: బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు, నాగపూరు, బోలాపూరు, బెంగుళూరు, తిరువేంద్రం, కోయంబత్తూరు, & కొచ్చిన్.

"దేశ భాషలందు తెలుగు లెస్స"
"సబ్బులందు వసంత్ సబ్బు లెస్స"

నిశాలాంధ్రలో న్యాయమైన బాయిలెట్ సబ్బు తయారు చేయు ఫ్యాక్టరీ ఇది ఒక్కటి మాత్రమే.

వసంత్ సబ్బుతో

నిత్యం వసంత ఋతువే.
నాణ్యమైన సబ్బు సరసమైనధర.

Vasant

వసంత్ సోప్ వర్క్సు లిమిటెడ్,
విజయవాడ.

పారిశ్రామిక గృహవసతి

హైదరాబాదు ప్రభుత్వంచే రు. 71,30,000 మంజూరు

హైదరాబాదు, నవంబరు 12: పారిశ్రామిక గృహవసతి ప్రణాళికక్రింద 1954-55 సంవత్సరంలో 1800 ఒంటరి గదులు, 200 ఇంటగదులు కలవసతులను నిర్మించటానికి హైదరాబాదు ప్రభుత్వం 71,30,000 రూ. కు మంజూరు చేసినట్లు అధికారవర్గములబట్టి తెలిసింది. ఈ ఇళ్ళకు కావలసిన మంచినీరు, మురుగునీరు, విద్యుచ్ఛక్తి సదుపాయాల వ్యయంకూడా ఇందులో నే చేరుతుంది.

1952-53, 1953-54 ప్రణాళికల క్రింద హైదరాబాదు పట్టణం, జిల్లా కేంద్రాలలో 8,940 ఇళ్లు నిర్మించాలని సొమ్ము కేటాయించారు. ఇందులో హైదరాబాదులో నిర్మించదలచిన 1,715 ఇళ్ళలో 1,292 ఇళ్లు ముగింపబడినాయి. రెండు నెలలలోగా తక్కినవికూడా నివాసానికి సిద్ధపరచబడతాయి: జిల్లా కేంద్రాలలో నిర్మించదలచిన 2,225 గృహాలలో 210 మాత్రం ముగింపబడినాయి. ఈ కార్యక్రమం యీనెల 1955 ఫిబ్రవరికి పూర్తి అవుతుంది. ఈ గృహాలలో సౌకర్యాలు కలిగించే నిమిత్తం 28,88,000 రూ. హైదరాబాదు ప్రభుత్వం వ్యయిస్తుంది.

(యు. పి. ఐ.)

విద్యార్థి ఆత్మహత్య

హైదరాబాదు, నవంబరు 12:— హైదరాబాదులో ఒక విద్యార్థి వసతిగృహంలో ఉంటున్న శ్యామసుందర రెడ్డి అనే 16 ఏళ్ళ విద్యార్థి నేటి మధ్యాహ్నం ఉరిపోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతడు "ఆల్ పాయింట్స్ హైస్కూలు" విద్యార్థి. ఈవార్త తెలియగానే ప్రధానోపాధ్యాయుడు, పోలీసులు అక్కడికి పరుగెత్తుకొని వెళ్లారు.

ఇతడు హుడ్ నగర్‌లోని శ్రీ అనంతరెడ్డి అనే భూస్వామి కుమారుడు.

(యు. పి. ఐ.)

కొందరు ఉపాధ్యాయులపై చర్య

కర్నూలు, నవంబరు 12: అమలాపురం ప్రభుత్వ ట్రైనింగుపాఠశాలలో చదివిన బాదాపు యాడు వందల మంది విద్యార్థులు తాము చేసుకొన్న ఒప్పందం ప్రకారం మూడేళ్లపాటు ఉపాధ్యాయులుగా పనిచేయనందున వారిపై చర్య తీసుకోబడగలదని గెజెటులో ప్రకటించబడింది.

హెచ్చుమిర్చి పంట

కర్నూలు, నవంబరు 12: ఈసారి ఆంధ్రరాష్ట్రంలోని మిర్చి 75,800 టన్నులు దాకా పండుతుందని ఆంధ్రా రెవిన్యూబోర్డువారు అంచనా వేశారు. నిరుటి పంట 68,900 టన్నులు మాత్రమే. నిరుడు 165,500 ఎకరాలు మిర్చి వేయగా ఈసారి 1,90,000 ఎకరాలు వేయటమే ఇందుకు కారణం.

అఖిలభారత ప్రాథమికోపాధ్యాయ సమాఖ్య

28 న హైదరాబాదులో కార్యవర్గ సమావేశం

హైదరాబాదు, నవంబరు 13: అఖిలభారత ప్రాథమికోపాధ్యాయ సమాఖ్య కార్యవర్గసమావేశం ఈనెల 28 వ తేదీ ఇక్కడ జరుగుతుంది. జనవరి 7 వ తేదీన అఖిలభారత ఉపాధ్యాయ దినోత్సవాలు జరపటానికి నీరు కార్యక్రమం నిర్ణయిస్తారు. అధ్యాపక భవన నిర్మాణం, ప్రాథమికోపాధ్యాయుల ఆర్థిక పరిస్థితి పైనివేదిక తయారుచేయటం, సమాఖ్యకు పతాకను ఏర్పాటు చేయటం మొదలయిన విషయాలను వారు పరిశీలిస్తారు.

నాగపూరులో జరిగిన అఖిలభారత ప్రాథమికోపాధ్యాయుల సమ్మేళనంలో ఆమోదించబడిన ప్రణాళికను సారంతీయూరు చేయబడినఉపాధ్యాయుల రికార్డులను కూడా వీరుపరిశీలిస్తారు.

(పి. టి. ఐ.)

హైద్రాబాద్ బ్యాంక్ దోపిడీ సొమ్ము మొత్తం స్వాధీనం

హైదరాబాదు, నవంబరు 12: గత రెండవ తేదీన ఇక్కడి "బ్యాంక్ ఆఫ్ ఇండియా" బ్రాంచిలో జరిగిన దోపిడీ కేసు దర్యాప్తు సందర్భంలో పోలీసులు రెండు రివాల్వరులు, ఒక పిస్తోలు, కూటాలు స్వాధీనపరచుకున్నారని తెలుస్తున్నది. దోపిడీ చేయబడినసొమ్ము 10 వేల రూపాయిలూ స్వాధీనపరచుకున్నట్లు కూడా తెలుస్తున్నది.

అనుమానంమీద ఇటీవల పూనాలో అరెస్టు చేయబడిన ఇద్దరు వ్యక్తులు చెప్పిన ఆచూకీబట్టి ఈ రివాల్వరులో మొదలయినవి స్వాధీనపరచుకోబడినాయి. పూనాలో ఒక బ్యాంకులో దొంగిలించిన రూపాయిల నోటుమార్చటానికి ప్రయత్నించగా ఉండగా గత వారం వీరి పట్టుబడినవి విషయం పాఠకులకు విదితమే.

వీళ్లు పూనా జైల్లోనుండు ఈ ఆయుధాలను ఒక పెట్టెలో పెట్టి సీలువేసి ఈ ఇరువురిలో ఒకరి ఇంట్లో దాచిపెట్టారు. మరొక వ్యక్తి ఇంకా దొరకకుండా తప్పించుకున్నాడు. ఈ ఇద్దరినీ అరెస్టు చేసినప్పుడు అతడుకూడా పూనాలో ఉన్నాడట. అతనికొరకు పోలీసులు దేశమంతటా గాలిస్తున్నారు.

(యు. పి. ఐ.)

ఉస్మానియా విశ్వవిద్యాలయ నిబంధనావళి

హైదరాబాదు, నవంబరు 12: ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రస్తుత నిబంధనావళి (చార్టర్) స్థానే కొత్తదానిని ఏర్పాటు చేసేటందుకు శాసనసభలో ఇప్పటి పరిస్థితులకు అనుకూలంగా ఒక చట్టం నిర్మించబడుతుందని హైదరాబాదు విద్యామంత్రి శ్రీ గోపాలరావు ఏక్బోటే నిల్లడించారు.

ఈ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల సమావేశంలో ప్రసంగిస్తూ నేటి సాయంత్రం ఆయన ఈ నిబంధనావళి చాలాకాలంక్రింద అనాటి పరిస్థితులకు అనుకూలంగా తయారుచేయబడిందని అది ఈనాటికి తగినట్లు లేదని అన్నారు. ఈ విశ్వవిద్యాలయాన్ని శాసనబద్ధమైన నిబంధనావళిద్వారా స్వయం పరిపూర్ణమైన సంస్థగా చేయాలని ఆయన చెప్పారు.

విశ్వవిద్యాలయ విద్యాస్వరూపంలో సంపూర్ణంగా మార్పు రావాలని విద్యామంత్రి చెప్పారు. "6 ఏళ్ళనుంచి 14 ఏళ్లదాకా వయస్సుగల పిల్లలకు ఆ ఎనిమిదేళ్లలో చెప్పే చదువులో చేసిక్ విధానానికి ప్రాధాన్యం ఇస్తూ కమ్యూనిటీ ప్రాజెక్టు జాతీయ విశాల కృషి ప్రాంతాలలో 200 పాఠశాలలు స్థాపించబడినాయి. ఇప్పుడున్న ప్రాథమిక పాఠశాలలను నీలయినంతవరకు చేసిక్ పాఠశాలలుగా మార్చాలని ప్రభుత్వం వాంఛిస్తున్నది. వచ్చే ఏడేళ్ళలో రాష్ట్రంలోని 18,000 ప్రాథమిక పాఠశాలలను చేసిక్ పాఠశాలలుగా మార్చగలమని ఆశిస్తున్నాము. ఉపాధ్యాయులకు తగు శిక్షణనిచ్చే నిమిత్తం శిక్షణాలయాలను పెంచాల్సి వలసికూడా ప్రభుత్వం నిశ్చయించింది." అని విద్యామంత్రి అన్నారు.

"చేసిక్ విద్యాశిక్షణ పాఠశాలలలో ఒకదానిని ఉన్నత చేసిక్ విద్యాశిక్షణ కళాశాలగా అభివృద్ధి చేయాలనికూడా ప్రభుత్వం నిశ్చయించింది. ఇప్పుడు రాష్ట్రంనుంచి బయటి కళాశాలలకు పోవలసి వస్తున్న అభ్యర్థులకు ఇది ఉపకరిస్తుంది" అని కూడా విద్యామంత్రి చెప్పుకొన్నారు. (యు. పి. ఐ.)

గులాంహసన్ మృతికి ఖమ్మం న్యాయవాదుల సంతాపం

ఖమ్మంమెట్టు, నవంబర్ 11: స్థానిక 'బార్ అసోసియేషన్' సభ్యులు, శ్రీ కల్వల వెంకట రాజారామ్‌గారి అధ్యక్షతన సమావేశమై, ఇటీవల కీర్తిశేషులైన సుప్రీంకోర్టు జడ్జి శ్రీ గులాంహసన్‌గారి మృతిపట్ల తమ గాఢ సంతాపాన్ని వెల్లడిస్తూ వారి కుటుంబానికి తమ హృదయ పూర్వక సానుభూతిని అందజేస్తూ తీర్మానించారు. ఈ సందర్భంలో, శ్రీ రఫీ అహమ్మద్ కిద్వాయిగారి మృతిపట్ల కూడా విచారాన్ని తెలుపుతూ మరో తీర్మానం చేశారు.

డ్యూరాండ్‌కప్ ఫుట్‌బాల్ పోటీలో హైద్రాబాద్ పోలీసుజట్టు విజయం

న్యూఢిల్లీ, నవంబరు 13: పరిగణ పదునొకండు నిముషాలు వ్యవధి ఉండగా సుపే పోటీన ఒక్క గోలుతో ఈ సంవత్సరం డ్యూరాండ్ కప్‌ను ఇవాళ సాయంకాలం హైదరాబాద్ సంపాదించుకుంది. ప్రతిపక్షం హిందుస్థాన్ ఎయిర్ క్రాఫ్ట్ (బెంగుళూరు) చాలా కట్టుదిట్టంగా బలంగా ఆడింది కాని, హైదరాబాద్ రక్షణశ్రేణి ఆధిక్యంగా నిలబడింది. పైగా హైదరాబాద్ గోల్ కీపరు బలీ కొన్ని తప్పనిసరి గోలులను అసాధారణంగా త్రిప్పికొట్టాడు. చివరకి బెంగుళూరుజట్టు ఒక గోలూ చెయ్యలేకపోయింది.

హైదరాబాద్ పోలీసులు డ్యూరాండ్ కప్పు సాధించడానికి ఇది రెండవసారి. 1950 లో ఒకసారి ఇది వీరికి లభించింది. పోతే, మున్నటి నే బొంబాయిలో టూర్నమెంటులో పాల్గొనాని రోవర్స్‌కప్ తెచ్చుకున్నారు. రోవర్స్ కప్ వరుసగా ఐదేళ్లనుండి వీరే నిలుపుకుంటున్నారు.

హైదరాబాద్ పోలీసులు ఈ ఏడు విజయద్వయం(రోవర్స్, డ్యూరాండ్) సాధించినందుకు హైదరాబాద్ పోలీసు కమిషనర్ రంగస్వామి అయ్యంగార్ అభినందనలు తెలుపుతూ తంతివార్తా పంపారు. "హైదరాబాద్ మిమ్మల్ని చూసి గర్విస్తున్నదని" ఆయన అందులో పేర్కొన్నారు.

ఈ ఏటి డ్యూరాండ్ కప్, వరుసగా రోవర్స్‌కప్‌లు పట్టుకొని వెళ్తున్న హైదరాబాద్ పోలీసుజట్టుకు వీరోచిత స్వాగతం ఇవ్వడానికి హైదరాబాద్‌లో సన్నాహాలు జరుగుతున్నాయి.

హైదరాబాద్ ఆటగాళ్లు: బలీ, అజీజ్, లతీఫ్, పాట్రిక్, ఇరుల్, నూర్, మెయిన్ (కెప్టెన్), లయాక్, దొరైస్వామి, సుసీ, మహమూద్.

ఆర్. కృష్ణన్ ఆస్ట్రేలియా ప్రయాణం

మద్రాసు, నవంబరు 13: నేవనల్ లాన్ టెన్నిస్ ఛాంపియన్ ఆర్. కృష్ణన్, ప్రత్యేకశిక్షణ పొందే నిమిత్తం ఆస్ట్రేలియా వెళుతున్నాడు. ఆల్ ఇండియా లాన్ టెన్నిస్ అసోసియేషన్‌వారు కృష్ణన్‌నిపంపుతున్నారు. కృష్ణన్ ఆస్ట్రేలియాలో టూరు మూలపాటు పర్యటన చేస్తాడు ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి అయినట్లు ఆస్ట్రేలియాలోని భారత హైకమిషనర్ జనరలు శరీ దువ్వ లాన్ టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శికి తెలియజేశారు.

కృష్ణన్ రేపు విమానంలో బయలుదేరి కలకత్తా వస్తున్నాడు.

థామస్‌కప్ టూర్నమెంటు

సెమిఫైనల్సులో హాంకాంగ్ గెలుపు

హాంగ్ కాంగ్, నవంబరు 13: థామస్‌కప్ బాడ్ మింటన్ టూర్నమెంటు ఆసియామండలం సెమిఫైనల్సులో హాంగ్ కాంగ్ నిన్న 6-3 తో జపాన్‌ను ఓడించింది.

నవంబరు 28 వ జరుగనున్న ఇండియా-పాకిస్థాన్ ఆటలో గెలిచే జట్టుతో హాంగ్ కాంగ్ ఫైనల్సు ఆడుతుంది. (రాయిటర్)

ఆంధ్రలో ఇంటర్‌జోన్ రెజ్లింగ్ పోటీలు

గుంటూరు, నవంబర్ 12: ఆంధ్ర రాష్ట్ర అమెచ్యూర్ రజ్లింగ్ సంఘ అధ్యక్షులు శ్రీ మోచర్ల శ్రీ హరిరావు గారు యీ విధముగా ప్రకటించుచున్నారు:-

1955 ఫిబ్రవరి ఆఖరు వారములో ఇంటర్ జోన్ రజ్లింగ్ ఛాంపియన్ షిప్పు టోర్నమెంట్సును ఆంధ్ర రాష్ట్రములో జరుపుటకు రజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు అనుమతించారు. ఆ పోటీలు నిర్వహించుటకు చురుకుగా ప్రయత్నములు జరుగుచున్నవి.

అంతేకాక 1955 సంవత్సరపు నేవనల్ రజ్లింగ్ ఛాంపియన్ షిప్పు టోర్నమెంట్సు ఫిబ్రవరి 17 వ తారీఖు నుండి జబ్బల్పూరులో జరుపుటకు నిశ్చయింపబడినది. అందులో పోటీ చేయుటకు ఆంధ్ర రాష్ట్రమునుండి అర్హులను పంపవలసి యున్నది.

ఆంధ్రరాష్ట్ర అవతరణా సంతరం ప్రథమ ఆంధ్రరాష్ట్ర అమెచ్యూర్ రజ్లింగ్ ఛాంపియన్ షిప్పులు 1955 జనవరి నెలలో గుంటూరులో జరుపుటకు నిర్ణయింపబడినది. ఆంధ్ర రాష్ట్ర అమెచ్యూర్ రజ్లింగ్ అసోసియేషన్ సభ్యులన్నూ పదరు అసోసియేషన్ అనుబంధ సంస్థల ద్వారా పంపబడు వారు మాత్రమే యిందు పాల్గొనవచ్చును. ఆమెచ్యూర్సు కాని వారలకు యిందు ప్రవేశములేదు.

మల్ల విద్యా ప్రవీణులు అభినవులు తగు శ్రద్ధ వహించి బలయవని కోరుచున్నారు. వివరములకు ఆంధ్రరాష్ట్ర అమెచ్యూర్ రజ్లింగ్ అసోసియేషన్ కార్యాలయం 4 వ లైను, బ్రాడీపేట గుంటూరు-2 అని వ్రాయబలయును.

(స్వ. వి.)

రేడియో

మంగళవారం నవంబరు 16

విజయవాడ

ఉ॥ 6-55 స్వాగతం 7-0 తెలుగున వా. 7-15 మద్రాసు (బి) బలె 7-30 మద్రాసు బలె 8-0 ఆంగ్లమున వార్తలు.

మ॥ 12-30 మధ్యమిక పాఠశాలలకు రైలింజన్ (ప్రసంగం) 1-0 (ఎ) బలె 1-40 హిందీ వా. 1-50 తెలుగున వా. 2 0 (బి) బలె 2-15 ఉన్నత పాఠశాలలకు రామాయణమునుండి రసవత్తర ఘట్టములు:ఋష్యశృంగుడు (ప్రసంగం) విద్యార్థి విశ్వం రౌద్రరసరాగములు (ప్రసంగం) సంధ్యావందనం శ్రీనివాసరావు 4-0 ప్రాథమిక పాఠశాలలకు-రంజాన్ (ప్రసంగం).

సా॥ 5-30 చిట్టికలఅధ్యయ్య 6-0 సంగీతశకలం 6-15 ప్రాంతీయ వా. 6-25 స్థానిక ప్రకటనలు 6-30 గ్రామ కార్యక్రమం 7-0 తెలుగున వా. 7-15 పురాణ కాలక్షేపం 7-30 (ఠ) 7-45 కళాశాల విద్యార్థి సమస్యలు.ఉద్యోగ నిర్వాయం చర్చ డి. నిత్యానాథబాబు ఎన్. వంకటేశ్వర రావు జంధ్యాల దక్షిణామూర్తి 8-0మూబచెర్ల నాగయ్య నాదస్వరం 8-30 స్వాతి తిరునాళ్ కృతులు 9-0 అం. వా. 9-15 స్వయంసహాయం (అం. ప్ర సం గం) 9-30 మూబచెర్ల నాగయ్య నాదస్వరం 10-0 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

ఉ॥ 6-55 స్వాగతం 7-0 వాద్య సమ్మేళనం 7-15 తమిళమున వా.7-30 కె. ఎస్. కృష్ణన్ 8-0 ఆం. వా.

మ॥ 12-30 మా. పాఠశాలలకు(ఠ) 1-0 మహిళామండలి 1-30 (ఠ) 1-40 హిందీ వా. 1-50 (ఠ) 2-0 తమిళమున వా. 2-10 (బి) బలె 2-15 ఉ. పాఠశాల (ఠ) 4-0 ప్రా. పాఠశాల (ఠ) 4-30 పాశ్చాత్య సంగీతం (ఠ).

సా॥ 5-30 జి. రుక్మిణి వీణ 6-0 ఆం. వా. 6-15 ప్రాంతీయ వా. 6-25 ఆనందవల్లి 7-0 సుబ్రహ్మణ్యం భారతి కీర్తనలు—ఎస్. నరసింహులు 7-15 తమిళ వా. 7-30 (ఠ) 7-45 తిరుచిబలె 9-0 ఆంగ్లమున వా. 9-15 హిందీపాఠం 9-30 చెంబై నారాయణన్ 10-0 వాద్య సంగీతం (ఠ) టి. ఆర్. మహాలింగం—వేణువు 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

ఉ॥ 7-0 తెలుగున వా. 7-15 ఉదయగానము (ఠ) 8-0 ఎ బలె.

మ॥ 12-0 కార్మికుల కార్యక్రమం 12-30 మధ్యమిక పాఠశాల 1-0 (ఠ) 1-30 ఆంగ్లమున వా. 1-40 (ఠ) 1-50 తెలుగున వా. 2-0 సారంగి 2-15 ఉ॥ పాఠశాలలకు 4 ప్రా॥ పాఠశాలలకు 4-30 ఎ బలె.

సా॥ 5-30 ఎ బలె 6-15 ప్రాంతీయ వా. 6-25 లలితగీతం—పి. బి. శ్రీనివాస్ 6-30 గ్రామ కార్యక్రమం 7-0 తెలుగున వా. 7-15 పురాణ కాలక్షేపం 7-30 తమిళ ప్రసంగం 7-45 ఎ బలె 8-15 తమిళ నాటిక 9-30 తిరుచి బలె 10-0 ఎ బలె 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్

ఉ॥ 6-55 సుప్రభాత్ 7-0 తెలుగున వా. 7-15 జె. పటరాజన్ 7-45 గీత్ (ఠ) 8-0 ఆంగ్లమున వా. 8-15 హిందీ వా. 8-30 భయాల్ తుమ్రీ.

మ॥ 12-30 మం గళ గౌరి (ఠ) 12-50 మరాటీ వా. 1-0 మహిళాసమాజం 1-45 నాదస్వరం (ఠ) 1-50 తెలుగున వా.

సా॥ 5-30 సారంగి-ఘులాం సుహానుద్దీ ఖాన్ 5-45 సీస్ 6-0 మరాటీలో కార్యక్రమం 6-30 (ఠ) 6-40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ 7-45 కన్నడ వా. 8-0 వాదాదళి వా.—సమీక్ష: పి. ఎస్. ఆర్. ఆంజనేయశాస్త్రి 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-20 గీతావళి 8-30 జె. నటరాజన్ 9-0 ఆంగమున వా. 9-15 ఉర్దూ వా. 9-30 ఉర్దూ నాటిక 10-15 భయాల్ 10-30 ప్రసార సమాప్తి.

పోలీసు అధికారి మహాదేవన్ బదిలీ

కర్నూలు, నవంబరు12: 1953 అక్టోబరు 1 వ తేదీముందు మద్రాసు రాష్ట్రములో ఉంటూ ఆ తరువాత ఆంధ్ర రాష్ట్రానికి పంపబడిన పోలీసు అధికారి శ్రీ ఆర్. యం. మహాదేవన్ వెంటనే మద్రాసులోని భారత పోలీసు సర్వీస్ శాఖకు తిరిగి బదిలీచేస్తూ హోంశాఖవారు ప్రకటన చేశారు. ప్రజాసమ్మతి దృష్ట్యా వెంటనే అమలులోకి వచ్చేట్లు ఈ ఉత్తరువు చేయబడినట్లు ప్రకటన తెలుపుతున్నది.

తెలుగు మహాజన సమాజంలో సారస్వత సభ

శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారి ప్రసంగం

మద్రాసు, నవంబరు 13: విద్యాసాయంత్రం ఇక్కడి ట్రిప్లికేనులో తెలుగు మహాజన సమాజం సారస్వత శాఖ యాజమాన్యాన జరిగిన సభలో శ్రీ రాయప్రోలు సుబ్బారావు గారు "నవ్యాంధ్ర కవితా రీతులు" అనే విషయంపై ప్రసంగించారు. సభకు శ్రీయుతులు నిడదవోలు వెంకట్రావు, డా॥ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి గారులు వంటి ప్రముఖులు హాజరైనారు

సమాజం కార్యదర్శి శ్రీ గిరిజారామయ్యగారు ఉపన్యాసకులకు, సభికులకు స్వాగతం చెప్పారు. ఇటీవల క్రొత్తగా స్థాపించబడిన ఈ సమాజంలో సారస్వతశాఖ ఏర్పాటు చేసిన తొలి కార్యక్రమం ఇదేనని, ఈ కార్యక్రమం నవ్యాంధ్ర సాహిత్యానికి ఆచార్య పురుషులైన శ్రీ సుబ్బారావుగారి ఉపన్యాసంతో ప్రారంభం కావటం అనందకరమైన విశేష మని అన్నారు.

శ్రీ రాయప్రోలువారు తాము ఆరంభించిన నవ్యపథం ఎటువంటి పూర్వరంగంనుంచి నలుపబడిందో వివరించారు. తిరువూరు వాణ్మయంలోని తేటతెనుగు నుడికారపు సొంపు ప్రభావం తమపై ప్రసరించిందని ఆయన చెప్పారు. శృంగార గ్రంథ మండలులవారు అప్పటలో ప్రచురించిన శృంగార సాహిత్యం చూడగా ఒక విధమైన అసంతృప్తి భావం కలిగెనని, తత్కారణంగా కవితా చాదివర్ధనలు లేని భావోద్వేగపూరితమైన శృంగార కవితను రూపొందింపవలెనని తాము, తమ మిత్రులు ప్రయత్నించామని శ్రీ సుబ్బారావుగారు చెప్పారు. ఇంగ్లీషు కవితారీతుల ప్రభావంవలన రసభావాలను స్వీయ అనుభవంగా చెప్పే ఆత్మీయ కవిత్వం సృష్టించటం జరిగిందనికూడా ఆయన అన్నారు.

తాము, నవ్యసాహిత్య ప్రణేతలైన ఇతర సహచరులూ పూర్వపద్ధతిని సాహిత్య పఠనం చేసి ఉండటం వలన పటుత్వం, పాటవం కలిగినా యని ఈ నాటివారిలో చాలామందికి అవకాశం లేదని శ్రీ రాయప్రోలు వారు చెప్పారు. కవి కావ్యాన్ని విశ్లేషించుకోవటం ప్రాయాలి. కవిని ధర్మంగా అర్థావగతమైన ఉత్తేజాన్ని పాఠకులకు కలిగించాలి. నేటి అభ్యుదయ రచయితలలో కొందరు ఈధర్మాన్ని పాటించటంలేదు. దీని ఫలితంగా వారు సమాజ వికాసాన్ని, జీవితాన్ని భంగం చేస్తున్నారు". అని ఆయన నిరసించారు.

కవికి వేదాంతులు చెప్పే నివృత్తి మార్గానికి చాలాదూర మని, ఆనందాన్ని సౌందర్యాన్నీ ఆరాధించే ఏవ్యక్తి అయినా యాపత్తిపంచం మిథ్య అని తొలగి పోయనీ శ్రీ సుబ్బారావుగారు వివరించారు.

తరువాత శ్రీ నిడదవోలు వెంకట్రావుగారు ప్రసంగిస్తూ నవ్యాంధ్ర సాహిత్యానికి ఆచార్యులని శ్రీ సుబ్బారావుగారిని ప్రశంసించారు. ఆయన తెల్పిన విషయాలతో ఏకీభవిస్తూ పండితుల పాండిత్యం వలన సాహిత్యంలోని అనేక విశేషాలు తెలుసుకోబడతాయని శ్రీ వెంకట్రావు గారు చెప్పారు.

కార్యదర్శి వందన సమర్పణంతో సభ ముగిసింది.

వైయం ఐ. ఎ. వక్తృత్వ పోటీలు

మద్రాసు, నవంబరు 11: వైయం. ఐ. ఎ. వక్తృత్వ పోటీలు తెలుగు హిందీ తమిళము ఇంగ్లీషు భాషలలో యీనెలలో జరుపబడుతవి. ఎస్. ఎస్. యల్. సి. కి పైబడి విద్యనభ్యసించిన కళాశాలలు యితర విద్యాసంస్థల విద్యార్థులు యీ పోటీలలో పోటీచేయవచ్చును. వారిల్లి వెంకటేశ్వరాస్త్రుల రోలింగ్ కప్ తెలుగుపోటీ నవం 22 వ తేదీ పోసువారం, హిందీపోటీ నవం 24 బుధవారము, తమిళపోటి నవంబరు 25, ఇంగ్లీషుపోటీ నవంబరు 27 తేదీలలో జరుపబడుతవి. పైపోటీలన్నీ గోకలే హాలులో సా 5 గం. ఆయారోజులలో జరుగగలవు. ఇతరవివరాలు వై. ఎం. ఐ. ఎ. అసిస్టెంటు సెక్రటరీ నుండి బడియవచ్చును.

రాజంపేట తాలూకా రైతులకు సహాయం

ప్రజా సోషలిస్టుప్రముఖుల విజ్ఞప్తి

కడప, నవంబరు 10: రాజంపేట తాలూకాలో తెయ్యేరు, పంజనపదుల వరదలవల్ల ఇటీవల 14 గ్రామాలలో 250 ఎకరాలకుపైగా ఇసుక మేటలు వేసి పైర్లు పాడుకావటంతో పాటు, గ్రామాలలో రయితులకు నష్టంకలిగిందనీ, అందువల రైతులకు తక్షణం సహాయంచేసి, యంత్రాల ద్వారా ఇసుకను తీసివేయించి, తక్కువ వడ్డీకి రైతులకు బుణాలు యివ్వాలనీ నేడు ఆంధ్ర ప్రజా సోషలిస్టుపార్టీ సహాయ కార్యదర్శి బి. రత్నసభాపతి, జిల్లా కార్యదర్శి, బి. ఎస్. ఆచార్య, పి. లక్ష్మీరెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీధరశేషశిర్మగారలు జిల్లా కలెక్టర్ సాంబమూర్తిగారిని కలుసుకొని నివేదించారు. కొప్పోలు ఎటి కాలువను పొడిగించాలని అభ్యర్థించారు. కలెక్టర్ గారుతగుచర్యవెంటనే తీసుకోగలమని సమాధానం చెప్పారు.

ఆంధ్రలో విద్యుత్ స్కీముల అమలు

చివరి ఇంజనిరు స్థంభప్తి

మద్రాసు, నవంబరు 81: ఆంధ్రరాష్ట్రంలో విద్యుచ్ఛక్తి నిల్వాణాల ప్రగతి అనుకున్న ప్రకారంగా జరుగుతుందని ఆంధ్రరాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖ ఇంజనిరు శ్రీయులు సుబ్బారావుగారు ఇవాళ ఆంధ్ర పత్రిక ప్రతినిధికి చెప్పారు.

శ్రీ సోమయాజులుగారు ఇతర ప్రశ్నలకు సమాధానంగా ఇల్లాచెప్పారు: కర్నూలు జిల్లాకు మూడు ఖండే, కడప జిల్లాకు తుంగభద్ర విద్యుచ్ఛక్తి అందుబాటులోకి రానున్నవు. వచ్చే నేల 7 వ తేదీన మాచ్‌ఖండ్ ఇనిషాక్ గొట్టాలు పిడుగోకి ఎక్కించబడ నున్నాయి. ఈ ఏడాది రు కోట్ల 25 లక్షల రూపాయలు విద్యుచ్ఛక్తి ప్రణాళికలకు వినియోగింప బడగలదు. ప్రథమ పంచవర్ష ప్రణాళికలో ఆంధ్రరాష్ట్రానికి కేటాయించిన 50 కోట్ల రూ॥ లలో 24 కోట్లు అనగా 100 కి 46 వంతులు విద్యుచ్ఛక్తి ప్రణాళికలకే కేటాయించబడినవి. ఈ ప్రణాళిక ప్రకారం చురుకుగా ప్రజలకు విద్యుచ్ఛక్తి అంద చేయబడుతుంది."

శ్రీ సోమయాజులుగారు రేపుబయలు దేరి మాచ్‌ఖండ్ వస్తున్నారు.

చెన్నపురి ఆంధ్ర విద్యార్థి విజ్ఞానసమితి సాంస్కృతి వారోత్సవాల ప్రారంభం

మద్రాసు, నవంబరు 18: శ్రీ జి. వి. సీతాపతిగారు నిన్న సాయంత్రం ప్రభుత్వ ఆర్ట్సు కాలేజీలో చెన్నపురి ఆంధ్ర విద్యార్థి విజ్ఞాన సమితి సాంస్కృతిక ఉత్సవాల ప్రారంభోత్సవానికి అధ్యక్షతవహిస్తూ సంస్కృతి అనేది ఏవొక్కజాతికి ప్రత్యేకసొమ్ము కాదనీ ప్రపంచంలో వివిధజాతులవారు ఒండొరుల సంస్కృతులను పరిగ్రహించుకొని వ్యవహారికి నేటి మానవజాతి అభివృద్ధిపొందగల్గుదని అన్నారు.

శ్రీ మోటూరి సత్యనారాయణ, యం. పి. గారు సాంస్కృతికోత్సవాన్ని ప్రారంభిస్తూ ఇటి ఉత్సవాలు తమ సంస్కృతిని తెలుసుకోటానికి కాకుండా అసంస్కృతిని అవగాహనం చేసుకొని వృద్ధిపరుచుకోటానికి కూడా సహాయకారిగా నుండేటివి ప్రయోజనమగునని అన్నారు.

సభాప్రారంభంలో సమితి అధ్యక్షులు శ్రీ యస్. రోశినాయుడుగారు అధ్యక్షులకు ఉపన్యాసకులకు స్వాగతం పలికారు.

ప్రారంభోత్సవం అనంతరం ఉపద్రష్టరామన్ నృత్యం, కుమారి పి. సుశీల, శ్రీ మాధవపెద్ది సత్యంగారి సంగీతము, త్యాగరాయకళాశాల విద్యార్థుల ఏకాంకనాటకం లా కాలేజివిద్యార్థుల "దీపావళి" అనే రేడియోనాటకం యం. వెంకట్రామన్ (సెంట్రల్ పాలిటెక్నిక్) యం. సుబ్రహ్మణ్యం (లా కాలేజ్) ఏకపాత్రాభినయములు జరిగాయి.

గుంటూరు కాంగ్రెసు సమావేశాలు

భోజన, వసతి ఏర్పాట్లు

మద్రాసు, నవంబరు 14: గుంటూరులో ఈనెల 20, 21 తేదీలలో జరుగనున్న ఆంధ్ర శాసనసభా కాంగ్రెసు సభ్యుల, ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశాలకు వచ్చేవారు, ముందుగా శ్రీ మద్దిసుందరయ్య, గుంటూరు వారి పేర వ్రాస్తే, వారికి భోజనవసతి ఏర్పాట్లను చేస్తారు.

కర్నూలు కాంగ్రెసు ప్రతినిధుల ఎన్నిక

కర్నూలు, నవంబరు 18: ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు సంఘానికి సభ్యునిగా విజయభాస్కర రెడ్డిగారు ఇవాళ పోటీలేకుండా ఎన్నికైట్లు ప్రకటించబడింది. వీరికిపోటీగా నామినేషన్ దాఖలు చేసిన ఎస్. శంకరరెడ్డిగారు కాంగ్రెసు నుంచి సస్పెండ్ చేయబడటంవల్ల విజయభాస్కర రెడ్డిగారి నామినేషన్ సత్రం ఒక్కటే అనిమోదక వర్గంలో ఉన్నది.

నంది కొట్కూరు నుంచి ఎస్. సుబ్బారెడ్డిగారు కూడా ఎన్నికైట్లు ప్రకటించబ

"ప్రపంచ శాంతికై మీరుచేసే కృషి సఫలం కావాలి"

జన్మదినోత్సవ సందర్భంలో నెహ్రూకు రష్యా చైనా బర్మా ప్రధానుల శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, నవంబరు 13: రష్యా ప్రధాని మాలంకోవ్, చైనా ప్రధాని చౌ-ఎన్-లే, వీట్‌నామ్ అధ్యక్షుడు డా॥ హోచిమిన్ ప్రభృతి చినోదేశ ప్రధానులు, అధినేతలు ప్రధానమంత్రి నెహ్రూకు, ఆయనకు 65 వ జన్మదినోత్సవం నాడు ఆయురారోగ్యాభివృద్ధిని ఆకాంక్షిస్తూ, ప్రపంచ శాంత్యర్థం ఆయన కృషి సఫలం కావాలని కోరుతూ సందేశాలు పంపించారు.

చైనా ప్రధాని కానుకలు

చైనా ప్రధాని చౌఎన్‌లే ఈ జన్మదినోత్సవావసరాన్ని పురస్కరించుకొని నెహ్రూ ద్వారా భారత శిశువులకు కొన్ని బహుమానాలనుగూడా పంపారు. మట్టబలుప్పి, ఎఱ్ఱని కొంగలు, రకానికి 5 చొప్పున 20 రకాల బంగారుపువ్వుని చేపలు, ఈ బహుమానాలలో వున్నాయి. భారత శిశువులకానికి ఇవి. నెహ్రూ పంపించిన "ఆశ" (ఏనుగు పేరు) చైనా శిశువులకొన్ని తృప్తిగా చేస్తున్నంత చేయగలవని ఆశించారు. ఈ రకం దుప్పి, కొంగలు, చేపలు, చైనాలో తప్ప మరెక్కడా దొరకవు.

"ధీరోదాత్తుడు"

బర్మా ప్రధాని ప్రశంస

బర్మా ప్రధాని ఈ జన్మదినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని రంగూన్ రేడియోలో మాట్లాడుతూ, ప్రధాని నెహ్రూను ధీరోదాత్తుడు శాంతుని, శాంత్యభ్యుదయ పుంజీభూత మూర్తి అని వర్ణించారు. అఖిల ఆగ్నేయ ఆసియాను సంక్షుభితపరచి ప్రపంచశాంతికి దక్కని మార్గాలను తన్నివేసుకుపోతున్నదనిగాను, కర్మవీరునిగాను అభివర్ణించారు.

ఆంధ్రరాష్ట్రం కర్నూలు శ్రీ త్రిపేది, ఆయన భార్య శ్రీమతి కనుకు త్రిపేదీ నెహ్రూను దీవిస్తూ తంతి వార్తలు పంపారు. ఇందులో వారు ఆంధ్ర ప్రజలకు ప్రధానిపట్లగల మన్నన తెలియజేశారు. [illegible] తరఫున ఆంధ్ర [illegible] తరఫున శుభాకాంక్షలు.

మాలంకోవ్ సందేశం

రష్యా ప్రధాని మాలంకోవ్ తన సందేశంలో ఇలా అన్నారు: "మీయీ అన్నదినోత్సవం రోజున నా అభినందనలను గ్రహించండి. మీ ఆరోగ్యాన్ని నేను ఆకాంక్షిస్తున్నాను. వివిధజాతుల మధ్య శాంతికోసం మీరు చేస్తున్న కృషి ఫలించాలని గూడా కోరుతున్నాను."

చౌ ఎన్‌లే శుభాకాంక్ష

చైనా ప్రధాని చౌఎన్‌లె తమ సందేశంలో నెహ్రూకు ఆయురారోగ్యాభివృద్ధులను కోరుతూ, పైన పేర్కొన్న బహుమానం సంగతిని విశదం చేశారు. చైనా భారతదేశాల మధ్య మైత్రి చిన్నంగా భారత శిశువులం ఈ బహుమానాలను చూచి ఆనందించగలదని ఆయనభావిస్తున్నారు. ఈ బహుమానాలను ఢిల్లీలోని చైనా రాయబార కార్యాలయంవారు అని చేరగానే నెహ్రూకు సమర్పిస్తారు. పెకింగు రేడియోగూడా ఈబహుమానాన్ని గూర్చిన వార్తలను ప్రసారం చేసింది.

డా. హో చి మిన్

వీట్‌నాం డెమొక్రాటిక్ రిపబ్లిక్ అధ్యక్షుడు డా॥ హోచిమిన్ పండిట్ నెహ్రూను మహా శాంతిసేతగా అభివర్ణించారు తన గౌరవాభి వందనాన్ని, తన ప్రజల గౌరవాభి వందనాన్ని ఈ జన్మ దినోత్సవ సందర్భంలో స్వీకరించవలసిందని కోరారు. ఇండియా ప్రభుత్వంతోపాటు మీరువియత్ నాం, ఇండోచైనాలో శాంతిని స్థాపించడానికి ఘనమైన కృషి చేసి, వియత్ నాం, కంబోడియా, లావోస్‌లలో యుద్ధ విరమణ ఒప్పందాలు సర్వంగా అమలు జరిగేటట్లు చూడగల్గుతున్నారు. ఆగ్నేయ ఆసియాలోను, ప్రపంచంలోగూడా శాంతి స్థాపనకోసం నిర్విరామంగా మీరు చేసున్న కృషి మాప్రజలకు, గౌరవానికిభాజనం అవుతోంది. మీ యీ కృషిని వియత్ నాం ప్రజలు ఆసియా ప్రజలు, ప్రపంచ ప్రజలు హర్షిస్తున్నారు. ఉత్సాహంతో బలపరుస్తున్నారు. ప్రపంచ శాంతి సూత్రాల ననుసరించి ప్రపంచంలో సర్వవిధ రాజ్యాల సహజీవనానికి మీరు దిద్దుతున్న మార్గం సర్వజనవాదరణీయంగావుంది. మీకు దీర్ఘాయువును వాంఛిస్తున్నాను. మంచి ఆరోగ్యాన్ని వాంఛిస్తున్నాను. ఈవిధంగా మీరు ఆసియాలోను, ప్రపంచంలోను శాంతికోసం కృషి చెయ్యడంకోసం ఈరెండూ వాంఛిస్తున్నాను

బర్మాప్రధాని తన ప్రసంగంలో ప్రధాని నెహ్రూ తనకు కూర్చిన స్నేహితుడని అభివర్ణించారు. ఆయన దీర్ఘజీవి కావాలి. ఆసియాకు, ప్రపంచానికిగూడా ఆయన నాయకత్వం అవసరంవుంది అన్నారు.

నెహ్రూ జీవితాన్ని ఆ బాల్యం పరామర్శిస్తూ క్షితిసౌకుమార్యం, శ్రేయోమతి, అన్నింటికీ మించి త్యాగగుణం, ఇవి అందులో ప్రధానలక్షణాలుగా పేర్కొన్నారు. కష్టాన్ని, సుఖాన్ని ఆయన సమబుద్ధితో ఎదుర్కొన గల్గారని, నిష్పంగత్వం అందులో ప్రధానంగా గమనించదగివున్నదని అన్నారు.

నెహ్రూకు అధికారవ్యామోహం వున్నదనే వాళ్లను విమర్శించారు. నెహ్రూ లోవున్న ఈ త్యాగశక్తిని నిష్పంగత్వాన్ని గమనించలేని వాళ్లు ఇట్టి బాధకులోనౌతూవుంటారు. పుట్టింది మొదలుగా ఆయన భోగాన్ని త్యాగాన్ని చెస్తూ వచ్చారు. నిస్పంగత్వంలో మాధుర్యం ఏమిటో ఆయనకు అనుభవైక వేద్యం. ఇది గ్రహించలేనివాళ్లు, అధికారాలనున్నూ, తమ లక్ష్యములే ఆయనలోగూడా వున్నాయనుకుంటూ వుంటారు అన్నారు.

నెహ్రూ జీవితకృషినిగూర్చిమాట్లాడుతూ, ఆగ్నేయాసియా సంఘటనకోసం ఆయన చేస్తున్న కృషి అపూర్వమైంది. ఇది చిరస్థాయిగా ఆయనకు కీర్తి పతాకమై వెలుగొందుతుంది. జరిగిన 200 సంవత్సరాలుగా ఆసియాలో విదేశీయుల పెత్తనం సాగింది. ఇప్పుడు ఆ పెత్తనం కొన్నిచోట్ల రద్దయిపోయింది. ఇంకా ఇతరచోట్ల రద్దయిపోవడానికిసిద్ధంగావుంది. ఒక దేశంమీద ఇంకో దేశం ఆధిపత్యాన్ని బాహాటంగా గాని, సిద్ధాంతరీత్యాగాని, ఆమోదించిమాట్లాడే లక్షణం నెహ్రూలో ఎన్నడూ లేదు. అందువల్ల కొత్తగా ఈదేశాలు సాధించిన స్వాతంత్ర్య పరిరక్షణమే నెహ్రూకు ప్రధానతమ లక్ష్యం అయిపోయింది. నిరంతరం అదేవిధానాన్ని ప్రకటిస్తూ, నెహ్రూ ఆగ్నేయ ఆసియా సంఘటన కర్తగా రూపొందగల్గారు.

ప్రపంచంలో ఏకజర్మనీ మనుండలంతోగాని ముడిపెట్టుకోడం నెహ్రూ లక్షణం కాదు. అదిలో ఈ విధానాన్ని అటు, ఇటు, అందరు విమర్శించారు. ఆంగ్లో అమెరికా ముఠావారు ఆయన్ను కమ్యూనిస్టుల తాబేదారుడన్నారు. కమ్యూనిస్టు ముఠావారు ఆంగ్లో-అమెరికన్ బంటు అన్నారు. ఇందులో ఏదీ నిజంగాదని కొలక్రమంలో తేలివచ్చింది. నెహ్రూ తన విదేశాంగ విధానాన్ని యుద్ధాన్ని నివారించడానికి, దాన్ని రాకుండా చెయ్యడానికి గానుపన్నుకుంటూ వచ్చారు. ఈ విషయాన్ని ఇప్పుడు అన్ని దేశాలు మిక్కిలిగా గ్రహిస్తున్నాయి.

ఇండియా ఇట్లు వ్యవహరించడం వల్ల ప్రపంచానికి నిజమైన సేవ చేయగల్గింది. స్నేహశీలతలు, శాంతి కాముకములు అయిన ఇండియా ప్రయత్నాలు బహు ప్రతిష్టంభనాలను నివారించాయి. ప్రపంచంలో భిన్నధ్రువాలను నికోపం చేసి నెహ్రూ కొరియాలో, ఇండోచైనాలో తన విధానానికి విజయాన్ని సాధించారు.

చైనాకు వెళ్లివచ్చి నెహ్రూ అనేక విషయాలను గ్రహించారు. ఈ పర్యటన ఆయనకు మనో ఆవిష్కారంగా పర్యవసించింది. చైనాలో అధికారంవున్న శాంతి కాముకత్వంలో నెహ్రూకు విశ్వాసం కుదిరింది. ఆసియా వ్యవహారాలలో చైనా పెద్దపాత్రి నిర్వహిస్తుందని గూడా ఆయన విశ్వసిస్తున్నారు. ఇండియా చైనాలజనాభా 100 కోట్లు వుంది. ఈ రెండు దేశాలు ఆసియాలో పనికాక, ప్రపంచంలో గూడా ప్రముఖ పాత్రను నిర్వహిస్తాయి. ఈ ప్రపంచ వ్యవహారాలను దక్కదద్దడంలో నెహ్రూపాత్రఅమోఘమైంది. అందువల్ల ఆయన దీర్ఘాయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నాను.

నెహ్రూ 65 వ జయంతి

ఢిల్లీలో బాలబాలికల ఉత్సాహం

న్యూఢిల్లీ, నవంబరు 14: బాదాపు లక్షమందికి పైగా ఢిల్లీబాలురు, బాలికలు నేషనల్ స్టేడియంలో ప్రధాని నెహ్రూ జన్మదినోత్సవం జరిపారు. ఈ ఉత్సవానికి ప్రధాని తన మేనమర్నతోను, ఢిల్లీముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మప్రకాశ్‌తోను విచ్చేశారు.

నెహ్రూ స్టేడియంలోకి రాగానే అచ్చట చేరిన బాల బాలికలు "చాచా నెహ్రూకి జై" అంటూ జయజయధ్వానాలు చేశారు. నెహ్రూ ముకుళిత హస్తాలతో వారిని మర్యాదచేశారు.

నెహ్రూ ఈ ఉత్సవాలకు రాగా 66 మంది అహ్వానసంఘం బాలసభ్యులు భిన్నద్వారందగ్గర ఆయన్ను స్వీకరించి సభాస్థలానికితీసుకువచ్చారు. నెహ్రూకు ఇవ్వాళ 66 వ ఏడు వచ్చింది. అందుకు గుర్తుగా ఈ 66 మందితో ఈ సంఘం ఏర్పాటు చేయబడింది.

ఈఉత్సవం నిమిత్తం స్టేడియం అంతా అందంగా తోరణాలతో అలంకరించబడింది. ఈలక్షమంది బాల బాలికలేగాక నగరజనం గూడా ఎంతో మంది స్టేడియంకు వచ్చారు. స్టేడియం జనంతో కిటకిటలాడిపోయింది. పిల్లలు నెహ్రూను పుష్పమాలాలంకృతుణ్ణి చేసారు. నుదుట తిలకంవుంచారు. అనంతరం నెహ్రూ వారితోకలిసి శాంతిపోతాలను ఎగురవేశారు. నెహ్రూ ఒక కపోతాన్ని ఎగురవేయగా, 65 మంది పిల్లలు వరుసగా 65 కపోతాలను ఎగురవేశారు.

ఈఉత్సవం రెండుగంటల పాటు కొనసాగింది. జానపద నృత్యాలు, శరీరబల ప్రదర్శనాలు అవీ జరిగాయి. పిల్లలు నెహ్రూ ఆయుర్వృద్ధిని ఆకాంక్షిస్తూ ప్రార్థనలు చేశారు. ఈవుత్సవాలలో వివిధ రాష్ట్రాల ఆహారధ్యక్షులను కైశేసి, ఈబాలబాలికలు చేసిన ప్రదర్శనం నెహ్రూ మన్ననను పొందింది.

—

కాశ్మీర్ బేసిన్‌కొద్దు హరివారాయణ పురంలోని పాఠశాలలోని కొత్త గదిని మద్రాసు మేయరు ఆర్. మునుస్వామి పిళ్లైగారు 15 వ తేదీ సాయంత్రం 5 గంటలకు ప్రారంభిస్తారు.

"హామీలు యివ్వడానికి పుచ్చుకొనడానికి నేను చైనా వెళ్లలేదు"

తన పర్యటనోద్దేశ్యంపై భారత ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 13 హామీలు ఇచ్చేందుకూ, పుచ్చుకోనేందుకూ తాము చైనా వెళ్ళలేదనీ, ఆదేశం చూసి సంగతి ఎందర్థాలు అవగాహన చేసుకొని స్నేహరీత్యా వారిభావాలు తెలుసుకొని, మనభావాలు తెలిపేందుకే వెళ్లారనీ ప్రధాని నెహ్రూ అన్నారు.

నెహ్రూ ఇవ్వాళ పత్రికా ప్రతినిధులతో గోష్ఠి జరుపుతూ తాము చైనా వెళ్ళటంలోవున్న దేశాన్ని అక్కడ తాము చూసి తెలుసుకొన్న విషయాలనూ, ఆపైన తమకు కలిగిన అభిప్రాయాలనూ వివరించారు. (గోష్ఠిలో వివిధాంశాల గురించి ప్రశ్నలకు ప్రతుత్తరాలుగా నెహ్రూ తెలిపిన విషయాలను చాలా వరకు నిన్న నే సంగ్రహంగా ప్రచురించి ఉన్నాము. సం.)

చైనా పర్యటన గురించి నెహ్రూ ఇట్లా అన్నారు. చైనాసందర్శనం చాలా మంచిదే. ఏమైనా పొందారా అని అప్పుడప్పుడు కొందరు అడుగుతున్నారు. హామీలు, పత్రికా వర్తమానాలు అడిగటానికి నే నెవర్నీ పిలవలేదు. ఇది ఒక విధమైన పూచీ ఏ దేశమైనా భారతప్రభుత్వంనుంచి కోరటాన్ని నేను చాలా అక్రమంగా ఎంచుతాను. అసలు ఇటువంటి ప్రశ్నలకు మూలం ఒకరకమైన మనోవైకల్యం. అటువంటివి నాకు లేవు. తర్వాతి దేశాల ప్రజల మనస్సులను ఒకవిధంగా వుంచటము నేది వున్నది. అదికూడా జ్ఞాపకం వుంచుకోవాలి. కనుక మరొక దేశాన్ని అవగాహన చేసుకొనేటప్పుడు స్వదేశ దృక్పథంతో పరీక్షించరాదు.

1911 లో మంచూవంశం అంతరించింది లగాయతు చైనా అంతర్యుద్ధాలతో, దండయాత్రలతో భిన్నాభిన్నమయిపోయింది. ఆదేశపు ప్రస్తుత పాలకులవెనుక పాతికేండ్ల పైచిలుకు పోరాటం వున్నదన్న మాట. ఇప్పటి చైనాను గురించి ఆలోచించేటప్పుడు ఇది మనస్సులో వుంచుకోవాలి. 45 ఏండ్లు ఈ మధ్య ఇప్పుడే చైనాకు శాంతి అనేది లభ్యమయింది. అక్కడి పరిపాలనా వ్యవస్థ ఏ విధంగా చైనా వుండనీయండి. రెండు తిరాల అల్లకల్లోలాలనంతరం గొప్ప ఉపశమనం కలిగింది. జాతీయతా భావం ఒకటి పేరి వుంది. నాకు అగడాట్లపలో చైనా పూనాంపూనాం అయిన చైనా ఈ నాటికి సమైక్యమై, శక్తివంతమైనది. మలయాలోని కమ్యూనిస్టేతర చైనీయులు కూడా, ఇప్పుడు ఆ దేశం అట్లా అయివున్నందున గర్విస్తున్నారు. ఇవన్నీ తెలుసుకొన్నప్పుడే ఇప్పుడు అక్కడ జరుగుతున్న విషయాలు అర్థమవుతాయి.

చైనా ప్రస్తుత పాలకులు కమ్యూనిస్టులనటంలో సందేహమేమీ లేదు. వారు కమ్యూనిజం, మార్క్సిజం అంశే తమ వుద్దేశాలేమిటో వాటినే ఆధారం చేసుకొని ఒక రాజకీయ, ఆర్థిక వ్యవస్థను రూపొందించి శాంతి పరమైన చైనా పరిస్థితులకు అనుగుణంగా మార్చుకొన్నారు. అక్కడి ప్రభుత్వ వ్యవస్థకూ మన దేశంలోని ప్రభుత్వ వ్యవస్థకూ ఎక్కడా పోలిక లేదు. మనది పార్లమెంటరీ డెమొక్రసీ, వారిది పీపుల్స్ డెమొక్రసీ అంటున్నారు. ఏదిని పిల్చినా జాతి అభివృద్ధి, పురోగతులకు బలమైన ఫలితాలు నిస్తున్నదా లేదా అన్నదే ప్రశ్న. ఈ పద్ధతులవల్ల కలిగే ఫలితాలు పడిన క్రమకు తగ్గవేనా అన్నది భవిష్యత్తే నిరూపించగలదు.

మనదేశం అమెరికా, బ్రిటన్, రష్యా, చైనా పద్ధతులలో దేనినో ఒకదానిని గుడ్డిగా అనుసరించటం నాకు సమ్మతం కాదు. అంటే ఆ పద్ధతులుంటే నాకు ఇష్టంలేదని కాదు. మనం మన బుద్ధి, మన అలోచన ననుసరించి మనం వ్యవహరించాలి స్వీయవ్యక్తిత్వం ఏమీ లేకుండా వూరికే ఇతరులను అనుకరించే వ్యక్తివల్ల ప్రయోజనం ఏమిటి? ఇతర దేశాలలోవున్న మంచిని నేర్చుకోవాలని నా అభిలాష. మన దేశం యూరప్ అమెరికాలనుంచి చాలా నేర్చుకొన్నది. రష్యా, చైనాలనుంచి కూడా చాలా నేర్చుకోగలదు. ముఖ్యంగా ఇప్పుడు చైనా నుంచి ఎక్కువ నేర్చుకోగల దనుకొంటాను. ఆదేశాన్ని మనదేశాన్ని ఎదుర్కొన్న సమస్యలు ఒకేవిధమైనవి. కాని రష్యాను ఎదుర్కొన్నవీ మన సమస్యలూ ఒక విధమైనవికావు. ఇందుకు అనేక కారణాలు వున్నాయి. ఒక దేశమిటంటే, రష్యా, వైశాల్యం ఎక్కువ, జనాభా తక్కువ. చైనా, భారతదేశాలలో జనాభా ఎక్కువ వైశాల్యం తక్కువ కనుక చైనాలో భూమికీ, పరిశ్రమలకూ సంబంధించిన సమస్యలను ఎట్లా పరిష్కరిస్తున్నారో తెలుసుకోవాలని నేను అభిలషించాను.

వివిధసమస్యల విషయంలో మనం అనుసరిస్తున్న ధోరణివల్ల చైనా అనుసరించే దానికంటే ఎక్కువ ప్రయోజనాలు వున్నాయి. మిగతా విషయాలలో వారిధోరణి చాలా మెరుగుగా వుంది. ఆ దేశంలో, విస్తారమైన దేశం అంతటమీదా అధికారం ఒకేచోట వుంది. అయితే సంప్రతింపులకు ఒక పద్ధతిమైన విస్తృతమైన పద్ధతివుంది. మన దేశంలో అట్లా కాక ఫెడరల్ వ్యవస్థ పెట్టుకొన్నాము. ఇది అప్పుడప్పుడు నిదానంగా పనిచేసినా, ఇందులో చాలా సుగుణాలు వున్నాయి. మన దేశానికి ఇదే ఉత్తమమయినదని నా దృఢాభిప్రాయం.

మన దేశంలో పత్రికలు, మరికొన్ని ప్రజాహిత సాధనాలూ ప్రభుత్వాన్ని విమర్శిస్తాయి. చైనాలో ప్రధాన విధానాల విషయంలో ప్రభుత్వాన్ని విమర్శించటం మనేదిలేదు. అందువల్ల దేశంలో గొప్ప అభివృద్ధి జరుగుతున్నదనే అభిప్రాయం కలుగుతుంది. కనుక ఒక విధంగా ఆ పద్ధతి ఉపయోగకరమే.

చైనావారు రష్యా సాంకేతిక ప్రావీణ్యం పెచాలావరకూ ఆధారపడుతున్నారనడంలో సందేహంలేదు. మంచూరియాలో రష్యన్ సాంకేతిక ప్రవీణులు సెలకొల్పిన ఒక ఉక్కు కర్మాగారం చూశాను. ఒక ఏడాదిలో ఇది చైనావారికి అప్పగించి వేస్తున్నారట. చైనావారికి చాలామంది రష్యన్ సాంకేతిక ప్రవీణులు సహాయం చేస్తున్నారు.

తైవాన్ విషయంలో చైనావారిలో చాలా ఉద్రేకం, తీవ్రభావం కనిపించింది. తైవాన్ ఒక్కటేకాక అచ్చు పక్కల ఇంకా చిన్న చిన్న దీవులు చాలా తైవాన్ ప్రభుత్వ సేనలతో నిండివున్నాయి. అవి అట్లా వుండటం తమ కెంతో ప్రమాదకరమనీ చైనా నాయకులు నాకు తెలియజెప్పారు. చైనా అన్ని దేశాలతోనూ రాజకీయ సంబంధం పెట్టుకోవాలనే కోరుతున్నది.

అన్యదేశాలలోని చైనావారిని గురించిన సమస్య సులభంకాదు. బర్మా, ఇండోనీషియా, సయాం మొదలైన వాటికి వుంది. ఈ విషయాల గురించి ఆయా దేశాలతో బిడిగా వ్యవహరించటం విధానంగా పెట్టుకొన్నారు చైనావారు. అంతర్జాతీయ కమ్యూనిజం, విద్రోహ కార్యకలాపాల విషయంలో పందలిలోనే స్పష్టీకరింపబడే వున్నది. ఆ ప్రకారం ప్రవర్తిస్తారా అనేది చూడవలసిందేకాని, చెప్పవలసింది కాదు.

నాకు చైనా అంటేగానీ, మరదేశమంటేగానీ ఎంతేమాత్రంభేదంలేదు. ఎవరికో భయపడి మనం ఏదో విధానం అవలంబిస్తున్నామని మీరు అనుకొంటున్నట్లయితే పూర్తిగా పొరపాటు బడ్డారన్నమాట. అయితే ఇతర దేశాలు భయపడుతున్నాయని నాకు తెలుసు. భయం చెడ్డది. కనుక అవి భయపడరాదని నా వుద్దేశం. అందుచేత చైనావారానీ, మరదేశం వారానీ ఇతర దేశాలు భయపడేటటువంటి చర్యలు ఏమీ చేయరాదని నా అభిలాష. ఈ నాఅభిప్రాయాన్ని నేను పెకింగ్‌లో వెల్లడించాను.

ఆగ్నేయాసియా సమస్య రక్షణసంధి అనే దానిని 'మనిలా సంధి' అనటమే మంచిది. ఆసంధిని గురించి మన అభిప్రాయాలు ఇదివరకే స్పష్టంగా ప్రకటించి వున్నాము. దానిని గురించి చైనా నాయకులతో నేను చర్చించలేదు. నేపాల్‌లో భారతదేశ ప్రత్యేక స్థానాన్ని గురించికూడా నేను వారితో చర్చించలేదు. నేపాల్ తీరుతెన్నులు వారికు కు. ఐ. పింగ్ట చైనాలో ఆశ్రయం మీద వ్యవహరించటం ఏదో నామమాత్ర ధోరణిలో జరిగిందని నాకు తెలుస్తోంది. అంతకుమించి ఆ విషయమై చర్చ ఏమీ జరగలేదు. ఇకమీదట సింగ్ ఏమైనా చేయగలుగుతాడని నే ననుకోను.

మీ పరామర్శన సిద్ధాంతం స్వాతీయ ప్రపంచ సంగ్రామాన్ని నివారించే [illegible] అంటూ [illegible] అని అడుగగా నెహ్రూ అది చాలా సమస్యే అనవచ్చు. సమాజీవనమో, మహాజాతివనమో తప్పనిసరిగా తేలవలసి అన్నారు.

పి. యస్. పి. కార్యక్రమం

(1 వ పేజీ తరువాయి)

గ్రామము, కమ్యూనిస్టు అభ్యర్థులను ఓడించే అవకాశాలను పెంపుచేయటం జరుగుతుందనీ కూడా శ్రీ చక్రధర్ వివరించారు.

శ్రీ చక్రధర్ గారు కమ్యూనిలనుంచి వారాపురూరు, ప్రజాసోషలిస్టుపార్టీ పదవులనికి పోటీపడుతూ ఇవాళ ఇక్కడకు రావటం సంభవించింది.

ఆంధ్రప్రజాసోషలిస్టు పార్టీ చర్య

అఖిలభారత ప్రజాసోషలిస్టు పార్టీ కార్యదర్శులు ఆశోక మెహతా, పాదిక్ అలీలు జారీచేసిన ఆ దేశాన్ని బుద్ధిపూర్వకంగా త్రోసి రాజని ప్రకాశం మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని బలపరిచి, మంత్రివర్గ పతనానికి ఆంధ్ర ప్రజాసోషలిస్టు పార్టీ దోహదం చేసిందని ఇక్కడ అభిజ్ఞవర్గాల ద్వారా తెలియవచ్చింది.

మద్యనిషేధ సమస్య విషయంలో ప్రకాశం మంత్రివర్గానికి వ్యతిరేకంగా ఓటుచెయ్యరాదని స్పష్టంగా ఆంధ్ర ప్రజాసోషలిస్టుపార్టీకి ఆదేశం పంపబడినట్లుకూడా తెలియవచ్చింది.

శ్రీ లచ్చన్న ప్రకటన

మద్రాసు, నవంబరు 14: రైతుల శ్రేయస్సునకు అనుగుణమైన విధంగా తమ పార్టీ ఎన్నికల ఒప్పందాలు చేసుకోవడానికి తిమ కాశ్రేణలేదని కృషికార్ లోక్ పార్టీ నాయకులు గొకులచ్చన్నగారు ఇవాళ ఒక ప్రకటనలో చెప్పారు.

వారు ఇల్లా అన్నారు: "ఏ పార్టీతో ఒప్పందం చేసుకుంటామనేది ఇప్పుడే చెప్పలేము. 25 వ తేదీలోగా మా పార్టీ ఎన్నికల ప్రణాళికను ఆలోచించడానికి సమావేశమౌతుంది. ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకుండా శాసన సభను రద్దుచేయడం నిరంకుశత్వమే కాగలదు. కృషికార్ పార్టీ మంత్రివర్గాన్ని స్థాపిస్తుందనీ, దాన్ని నిలుపుకుంటుందనీ గవర్నరుకు చెప్పాను. ఎన్నికలకు భయపడే ఆమాట చెప్పలేదు. అది ప్రజాస్వామ్య మర్యాదగనుక అన్నాను. ఆ మర్యాదను మన్నించనప్పుడు ఎన్నికలకు కృషికార్ లోక్ పార్టీ సిద్ధపడు."

మద్యనిషేధ నిబంధనల సవరణ

(1 వ పేజీ తరువాయి)

సంజీవరెడ్డిగారు మాటలాడుతూ ఆచరణలో దుర్వినియోగమవుతోందనే కారణంవల్ల, మెడికల్ సర్టిఫికెట్ల పద్ధతిని వ్యతిరేకించారనే విషయాన్ని పేర్కొనటం జరుగుతోంది. ఆప్రకటన సత్యంగా లేకపోవటంవల్ల, ఆ స్థితిలోమంత్రివర్గం పతనం నుంచి రక్షించబడటం జరుగలేదనీ, ఆ పద్ధతిని పోనాడటం జరుగుతుందని రెడ్డిగారు చెప్పలేదనీ రాజకీయవర్గాలవారు అంటున్నారు.

రాజకీయవర్గాల ద్వారా ఎన్నికలు జరుగక తప్పదనీ, ఆ ఎన్నికలలోమద్యనిషేధ సమస్య ఒక ప్రధానాంశం కాగలదనీ, మద్యనిషేధచట్టం విషయంలో కొన్ని సడుపాయాలు చేయటానికి తాము వ్యతిరేకంకాదని పిటర్లకు ఈనాటి మంత్రులు చెప్పదలచి ఉండవచ్చునికూడా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

మెడికల్ సర్టిఫికెట్లకై పటుపట్టకుండా, విదేశీ మద్యవానియాలకు అనుమతులు ఇవ్వటానికి వీలుగా మద్యనిషేధ నిబంధనలు సవరించాలని తలపెడిన మంత్రివర్గ నిర్ణయం, రామమూర్తి కమిటీ నివేదికలోని ఒక సిఫార్సుకు అనుగుణ్యంగా ఉంది.

రామమూర్తి కమిటీ సిఫార్సులు అమలు, గత అవిశ్వాస తీర్మానానికి, కారణమైన అంశాలలో ఒకటి. రాబోయే ఎన్నికలలో కూడా ఈ సమస్యయే అతి ప్రధానమైన పాత్ర వహించవచ్చు.

రామమూర్తి కమిటీ సిఫార్సులను అమలుపర్చాలని ఆంధ్ర అసెంబ్లీ వారైతే సమావేశం మే 27 వ తేదీన తీర్మానించింది.

ప్రస్తుతం మంత్రివర్గం చేసినదని చెలువడిన నిర్ణయం, ప్రభుత్వ మద్యనిషేధ విధానంలో మార్పు రావాలని కోరుతున్న ప్రస్తుత శాసన సభలోని కొందరు సభ్యులకు సంతృప్తిని కలిగించవచ్చని చెప్పబడుతోంది.

గోతు యశోదాదేవిగారి విడుదల

మద్రాసు, నవంబరు 14: శ్రీమతి గోతు యశోదాదేవి, కె. సుభద్రమ్మ, మున్నగు 11 మంది కల్లు గీత సత్యాగ్రహులను నిన్న రాయవెల్లూరు జైలు నుంచి ప్రభుత్వంవారు విడిచిపెట్టారు. ఆ చల్లన్న గారీ సందర్భంలో ఇట్లా అన్నారు: "ఆడవాళ్లనే ప్రభుత్వం విడవలి పెట్టడం సౌకర్యంగా ఉన్నది. 200 మంది మగవాళ్లుగూడా ఉన్నారు. విశ్వాస రాహిత్య తీర్మానం శాసనసభలో వెగ్గిందిగనుక వాళ్లనూ వదలాల్సిందే".

ప్రభుత్వ ఎలెక్ట్రిసిటీ శాఖ ఆంధ్ర స్టేటు

టెండరు నోటీసు

దినపత్రికలలో ప్రకటించిన వరుసలకు పేరు పేరుగా పిలువబడిన టెండర్లు, సూపరింటెండింగు ఇంజనీరు, ఆంధ్ర పవర్ సిస్టమ్, విజయవాడ-2, వారి చే 10-12-1954 తేదీ వరకు దాఖలు చేసికొనబడును. కవర్లపై పనిపేరు వ్రాయవలెను.

1. విజయవాడ పవర్ హౌస్‌లో బొగ్గు, బూడిద హాండిలు చేయుట.
2. విశాఖపట్నం పవర్ హౌస్‌లో బొగ్గు, బూడిదహాండిలు చేయుట.
3. గుణదల (విజయవాడ) సెంట్రల్ స్టోర్సులో స్టోర్సు హాండిలు చేయుట.
4. బొమ్మూరు (రాజమండ్రి) సెంట్రల్ స్టోర్సులో స్టోర్సు హాండిలు చేయుట.
5. సింహాచలం (విశాఖపట్నం) సెంట్రల్ స్టోర్సులో స్టోర్సు హాండిలు చేయుట.

టెండర్లు 11-12-1954 న 3 గంటలకు అక్షుతికి హాజరులో వున్న టెండర్లు, లేక వారి అధికారము వ్రాతమూలకముగా పొంది యుండి హాజరులో వున్న ప్రతినిధుల రెదురుటగాని సూపరింటెండింగు ఇంజనీరు, ఆంధ్ర పవర్ సిస్టమ్, విజయవాడ-2, వారి ఆఫీసులో తెరువబడును.

ఒక్కొక్క పనికి వేరు వేరుగా టెండరు షెడ్యూల్లు, దాఖలు చేయవలెను. సదరు ఫారములు సూపరింటెండింగు ఇంజనీరు ఆంధ్ర పవర్ సిస్టమ్, విజయవాడ-2 వారి ఆఫీసు నుండి ఫారము 1 టికి రు. 2-0-0 (సేల్సుటాక్సుతో చేరి) "P.W. III-Other Remittances-Remittances on account of Superintending Engineer, Andhra Power System, Vijayawada-2" అను హెడ్డింగు క్రింద చెల్లించిన రశీదు దాఖలుచేసి, పొందవచ్చును.

డిపార్టుమెంటువారి ఫారములో పంపబడిన టెండర్లు నిరాకరింపబడును.

వి. సత్య,
సూపరింటెండింగు ఇంజనీరు,
ఆంధ్రా పవర్ సిస్టమ్, విజయవాడ.
11-11-54

టెండరు నోటీసు

మద్రాసు ప్రభుత్వపు సివిల్ [illegible] యిన్ శాఖకు చెందిన మద్రాసు [illegible] వద్ద లభింపగల 29,644 ఎండు [illegible] కు వాసములు-6 అడుగుల [illegible] 8 అంగుళముల వడిమిగాంత కలిగి [illegible] కొనుటకు సీలువేసిన టెండర్లు 195[illegible] డిసెంబరు 15 వ తేదీ సా. 5 [illegible] వరకు పంపగోరడమైనది. టెండరులు మద్రాసు కలెక్టరువద్దనుండి పొందవచ్చును.

మద్రాసు కలెక్టరు.

HEAVY REDUCTION
WATERPROOF SHOCKPROOF
EACH GTD. 10 YEARS.
SAME PRICE FOR ANY DESIGN.
Size 10½" No 88 Size 9½" No 88
No 88 or 75 WATERPROOF 15 JEWELS 40/- 17 JEWELS 50/-
No 88 or 75 NON-WATERPROOF LENS SHAPE 15 JEWELS R/G 15 " SUPERIOR
H. DAVID & CO.
POST BOX No -11424 CALCUTTA

పాత్రుడుగారి 'బాలసంజీవిని' (Regd)
పిల్లల లివర్ అండు స్ప్లీన్ వ్యాధులను నివారించును.
డా. పిల్లా పాపయ్య పాత్రుడు & బ్రదర్సు
19, దక్షిణ మాడావీధి, పైలాపురం, మదరాసు-4. Phone : 85254.
బ్రాంచి: 7, పారంగిపాణి కోవిల స్ట్రీట్, కుంబకోణము.
అన్ని నుండుల పాపులలోను దొరుకును.

70 ఏండ్ల నుండి ప్రసిద్ధిగాంచినది.
అందరు కెమిస్టులవద్దను అంగళ్లలోను దొరకును.
బాట్లివాలా ఎగ్ మ్యూనిక్
మరియు మాత్రలు.
చలిజ్వరము ఇక పారిపోండి అమ్మి జ్వరములకు
Sole Manufacturer: Dr. H. L. BATLIWALLA SONS & CO. LTD.
Batliwalla Building, 93 B. Portuguese Church Street,
Tele: Add. "CAWASHABAD" Dadar, Bombay-28.

దక్షిణ రైల్వే

మరాడవ తరగతి ప్రయాణికులకు న



ఎస్టేట్ డ్యూటీ భారమునుండి విముక్తి కోరుచున్నారా?

యునైటెడ్ ఇండియా మీ సమస్యలను సంతసముతో మీతో సంప్రతించగలదు.
జీవితబీమా పాలసీలపై మరణసంకము (ఎస్టేట్‌డ్యూటీ) విధింపబడు విధానమును తెలుసుగొన గోరెడివారికి తోడ్పడుటకుగాను మా హెడ్ ఆఫీసులో వేక స్పెషల్ డిపార్టుమెంటున్నది.
మారహన్య నలహాను పుచితముగాను, నిర్మొగమాటముగానూ పొందండి.

ది యునైటెడ్ ఇండియా లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

హెడ్ ఆఫీస్: యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్
పోస్టు బాక్స్: 281, మద్రాసు-1.
UI 160

ఆ దగ్గును అణచండి-ఆ గొంతుపుండుకు ఉపశమనం కలిగించి మాన్పండి-రొమ్ము, శ్వాసకోశ బాధలను వెంటనే తొలగించండి


FPY. 27-TEL

పెప్స్ సేవించండి. PEPS

జగద్విఖ్యాతి గాంచిన గొంతు, రొమ్ము టేబ్లెట్లు.
మందు లమ్మేవారి అందరివద్దా లభిస్తాయి.

పెప్స్ టేబ్లెట్లు గొంతు, రొమ్ము బాధలకు మన, నివారక సారములు కలవి. మీరు పెప్స్‌ను వుపయోగించునపుడు ఈ సారములు అవిరియై, మీ శ్వాసద్వారా గొంతుకలోనికి, శ్వాసమార్గం, శ్వాసకోశాలలోనికి కొనిపోబడుతాయి. ఇలా అవి నరసరి మిమ్మల్ని బాధించే భాగాలను చేరుకుంటాయి. అందుకే పెప్స్ అంతశక్తివంతమై, జగద్విఖ్యాతి గాంచినవి. పెప్స్ దగ్గును అణిచివేస్తాయి. గొంతుపుండు బాధను ఉపశమింపజేస్తాయి, కఫమును కోనివేసి, శ్వాసబాధను పోగొట్టుతాయి. ఇన్‌ఫ్లుయేంజా, బ్రోంకైటిస్ చికిత్సకు ఇవి అమోఘమైనవి.

మద్రాసు పోల్ ఏజంట్లు: దాదా & కంపెనీ, పార్కుటౌన్, మద్రాసు-3.

ఉన్నతపదవికి ఉత్తీర్ణత పొందినవాడు

సవన్ ఒక్లాక్ బ్లేడ్ మీకు ఏలాటి అనుకులాలనిచ్చును

డబ్బును మిగిలించును - ముఖతేజస్సు - హాయిగనుండు ముఖక్షౌరం మరియు పరిశుభ్రత-విజయమునకు మార్గం.

ప్రతిరోజు సవన్ ఒక్లాక్ బ్లేడ్‌తో క్షౌరం చేసుకోండి

7 o'clock BLADES



భారతదేశంలో వాయుశక్తి వినియోగం

అవకాశాలు చాలా ఉన్నట్లు ప్రవీణుని అభిప్రాయం

బెంగుళూరు, నవంబరు 12: భారతదేశంలో వాయుశక్తి నుపయోగించుకొనే అవకాశాలు బాగా ఉన్నాయని బ్రిటిష్ ఎలక్ట్రికల్ రిసర్చి అసోసియేషనుకు చెందిన గ్రామీణ విద్యుద్వ్యాయుచ్ఛక్తుల శాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ గోల్డింగ్ అభిప్రాయపడ్డారు. గతనెల 8వ వారంలో కొత్తఢిల్లీలో జరిగిన వాయుశక్తి, సూర్యరశ్మిశక్తి వినియోగసమ్మేళనంలో ఆయనపాల్గొన్నారు. భారతప్రభుత్వం ఆయా సౌనిమదేశంలో వాయుశక్తిని వాడుకొనే పద్ధతులు గురించి సూచనలు చేయవలసిందిగా కోరింది. ప్రొ॥గోల్డింగు దేశంలోని కొన్ని ప్రాంతాలలో పదేపదే మరోజులుగా పర్యటించారు. ఒక నెలలోజులలోగా ఆయన తమ నివేదికను సమర్పిస్తారు.

చిన్న చిన్న కొండలతో కూడిఉన్న సౌరాష్ట్ర తీరం వాయుశక్తి అభివృద్ధి వినియోగాలకు అనుకూలిస్తుందని, రాష్ట్రంలోని అంతర్భాగాలలో నీటికొరతఉన్నదికనుక వాయుశక్తియంత్రాలతో నీరుతోడించవచ్చునని గోల్డింగ్ చెప్పారు. కొన్నిప్రాంతాలలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తికికూడా వాయుశక్తిని విజయవంతంగా ఉపయోగింపవచ్చునని ఆయన అన్నారు.

తిరువాన్కూరు, కోయంబత్తూరు, కన్యాకుమారి అగ్రంప్రాంతాలలోని పర్వతశ్రేణులమధ్య వాయుశక్తి వినియోగకేంద్రాలకు అనుకూలంగా ఉంటుందని, అయితే వాయువేగాన్ని క్రమంగా కొంతకొలంపాటు కొలిచి మాపనిపిడప స్థలనిర్ణయాలు చేయాలని ఆయనవివరించారు.

గ్రామీణ విద్యుచ్ఛక్తి విషయం ప్రస్తావించి ఆయన ఇందుకు వాయుశక్తిని, సూర్యరశ్మిశక్తిని, కొమ్ములు, మండలు మొదలయిన వ్యక్తపదార్థులతోను విద్యుచ్ఛక్తిని సాధించవచ్చునని సూచించారు: ఈ విషయమై కొన్ని పరిశోధనలు చేసి ఇంగ్లాండులో 2½ అశ్వశక్తుల యంత్రాన్ని కనుగొన్నారని, అది ప్రయోజనకరిగా ఋజువైందని పలడిస్తూ ఇంకా ఇటువంటి యంత్రాలను ఉత్పత్తిచేయటం ఆరంభించలేదని ప్రొ. గోల్డింగ్ చెప్పారు.

ఆయన రెండురోజులక్రితం ఇక్కడి "ఇండియన్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ సైన్సు"లో కొన్ని ప్రసంగాలు చేయటానికి వచ్చారు. ఆ సంస్థ డైరెక్టరు శ్రీ యం. ఎస్. థాకర్ అతిథిగా ఉన్నారు. ఆయన సౌరాష్ట్ర, రాజస్థాన్, బొంబాయి, మద్రాసు, తిరువాన్కూరులలో పర్యటించి సప్తపు శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధనా మండలి వాయుశక్తి ఉపసంఘానికి చెందిన శ్రీ వి. వరదరాజన్ వెంట ఉన్నారు.

ప్రొ. గోల్డింగ్ ఈ పర్యటనను చాలా మెచ్చుకున్నారు. దీనితో పోల్చదగినది విదేశాలలోగూడా లేదని, భారతదేశపు అవసరాలను చాలా వరకు ఇది తీర్చగలదని ఆయనచెప్పారు.

ఈనెల 17వ తేదీన బయలుదేరి ఆయన కరాచీ కెయిరోలమీదుగా తిరిగి స్వదేశం వెళ్లారు.

శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధనా మండలి వాయుశక్తి ఉపసంఘంవారు రాజస్థాన్‌లో కొన్నిచోట వాయువేగాన్ని కొలిచేటందుకు ఏర్పాట్లు చేశారని ప్రొ. గోల్డింగ్ చెప్పిన సూచనలఆధారంతో వారు ఒక ప్రణాళిక తయారు చేయగలరని తెలుస్తున్నది. పి. టి. ఐ

శ్రీనగర్‌లో అశోక్ మెహతా వ్యతిరేక ప్రదర్శనం

ప్రభుత్వ సంబంధికు లెవ్వరూ పాల్గొనలేదని ఐ. జి. వివరణ

శ్రీనగర్, నవంబరు 12: మొన్ననిక్కడ అశోక్ మెహతాకు వ్యతిరేకంగా ప్రదర్శనలు చేసినవారిలో పోలీసులుగానీ, ప్రభుత్వోద్యోగులుగానీ, శాంతిదళాలలోని వారుగానీ ఎవ్వరూ పాల్గొనలేదని ప్రాథమిక దర్యాప్తువల్ల తేలిందని జమ్మూకాశ్మీర్ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ యిన్వార్ తెలియచేశారు. ఆరోజున గురువారాన్ జయంతీ మిలాదీనబీ కలిసి వచ్చాయి. చాలామంది ప్రజలు లాల్‌చౌక్ వద్ద అలంకారాలు చూడటానికి చేరారు. అంతలో మెహతా, ఆయన జంబడి సానికపి. ఎస్. పి. కార్యకర్తలు కొందరూ అటు రావటంచూసి కొందరు నివాదాలతో ప్రదర్శనం చేశారు. అంతేగాని పైన తెల్పినట్లు ప్రభుత్వ సంబంధీకు లెవ్వరూ లేరు. మెహతాకు ఎవ్వరో అబద్ధాలు చెప్పారు అని ఆయనన్నారు. మెహతా చేసిన ఆరోపణల గురించి దర్యాప్తు జరుగుతోందన్నారు.

ప్రజాసోషలిస్టుపార్టీ వంయుక్త కార్యదర్శి పాడిక్ ఆర్లీ, పార్లమెంటులో ఆ పార్టీ కార్యదర్శి ఎం. యస్. గురుపాదస్వామి ఈ సంఘటన గురించి కాశ్మీర్ ప్రభుత్వం పూర్తిగా దర్యాప్తు జరిపించి, ఇందులు బాధ్యులైన వారెవరో కనుగొనాలని ప్రకటనలు చేశారు.

జాతీయ వాలంటీర్ దళము

ప్రజలకు క్రమశిక్షణ గరపడానికి కొత్తసంస్థ స్థాపన

న్యూఢిల్లీ, నవంబరు 13: జాతీయవాలంటీర్ దళము అనే ఒకనూతన పౌరశక్తిగల దళమును స్థాపించ భారత ప్రభుత్వం నిశ్చయించినట్లు ప్రధాని పండిత నెహ్రూ ఈవేళ ప్రాంతీయసేవకులహాసంఘసభలో ప్రకటించారు.

రెండులక్షలమంది పౌరశక్తులతో కూడిన ఈ జాతీయ వాలంటీర్ దళము 1948లో స్థాపించిన అగ్నిలియరీ టెరిటోరియల్ ఫోర్సు (ప్రాంతీయసేన) స్థానమును ఆక్రమిస్తుంది. ప్రాంతీయ సైన్యములోనివారికి యిచ్చిన శిక్షణకంటె నుంచి శిక్షణమును ఈ కొత్తదళములోని వారికి యిస్తారు.

ప్రాంతీయ సేనలోనివారికి సైనికులకు యిచ్చిన శిక్షణము నే ఇస్తూవుండేవారు. కాని ఈజాతీయ వాలంటీరు దళములో సైనిక శిక్షణకంటె పౌర క్రమశిక్షణకు యెక్కువ ప్రాముఖ్యం యిస్తారు.

ప్రాంతీయ సైనిక దళములలోని గ్రామదళాలను 14 రోజులు, పట్టణదళాలకు 20 రోజులు మాత్రమే శిక్షణ యిస్తూవుండేవారు. ఇప్పుడు సాపించిన కొత్తసంస్థలో 30 రోజులు శిక్షణ యిస్తారు. కేవలము ప్రాథమిక శిక్షణ ఇవ్వడం మాత్రమేగాక వారిని అత్యుత్తమస్థాయిగాగూడా చేస్తారు.

దేశప్రజలకు క్రమశిక్షణ యివ్వడంలో ఈ కొత్త పౌరశక్తిగల దళము ముఖ్యపాత్ర వహిస్తుందనే ఆశను ఈనాటి కేంద్ర సలహాసంఘ సభలో సభ్యులు వెల్లడించారు.

శిక్షణకొలంలో ప్రతిభ చూపేవారి రికార్డు అట్టిపెట్టి వారికి యోగ్యతా పత్రాలు ఇవ్వాలని సంకల్పిస్తున్నారు.

ఈ దళములోనికి అభ్యర్థులను ఎందుకోడంలో కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతాలకు, ముఖ్యంగా కమ్యూనిటీ ప్రాజెక్టు అధికారులు తగిన సౌకర్యాలు యిస్తే ప్రాంతాలకు అభిమానం దూరుతారు.

జాతీయ కేడెట్ దళాల అభివృద్ధి

కేంద్ర సలహాసంఘ సూచన

న్యూఢిల్లీ, నవంబరు 13: భారతదేశంలో నేషనల్ కేడెట్ దళాల అభివృద్ధిని ద్వితీయ పంచవర్ష ప్రణాళికతో సమన్వయం చేయాలని ఆదేశం కేంద్ర సలహాసంఘ తొమ్మిదవ సమావేశంలో నిర్ణయించారు. ప్రధాని నెహ్రూ అధ్యక్షత వహించారు.

ఇలా చెబితే దీర్ఘకాల ప్రాతిపదికన అభివృద్ధికి నిర్ణయాలు చేయడానికి వీలవుతుంది. తగిన నిధులు సమకూర్చుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన వీలుకూడా కలుగుతుంది. త్వరలో ఏ కమిటీ అభిప్రాయాలు ప్లానింగు కమిషన్‌కు నివేదింపబడతాయి.

(యు. పి. ఐ.)

ఖాదీ గ్రామపరిశ్రమల సంస్థ

కేంద్ర ప్రభుత్వంచే గ్రాంట్లు మంజూరు

న్యూఢిల్లి, నవంబరు 13: అఖిల భారత ఖాదీ గ్రామపరిశ్రమల సంస్థకు మరికొంత మొత్తాన్ని గ్రాంట్లుగాను, ఋణాల రూపేణాను యిచ్చుటకు భారతప్రభుత్వం నిర్ణయించింది. ఖాదీ అభివృద్ధికి రూ. 6 లక్షలు ఋణంగా మంజూరు చేసింది. అధికోత్పత్తి ఖర్చులు భరించడానికి, ధరల తగ్గింపువల్ల వచ్చినపాలు పూడ్చుకోవడానికి ఖాదీ వుత్పత్తి సంస్థకు యివ్వడానికిగాను ఖాదీబోర్డుకు రూ. 5 లక్షలు గ్రాంట్లుగా మంజూరు చేసింది. గ్రామపరిశ్రమలలో తయారైన సరుకుల అమ్మకం ప్రోత్సహించడానికి, తిరిగి రాబట్టుకునే పద్ధతిమీద రూ. 5 లక్షలు మంజూరు చేసింది. (యు. పి. ఐ.)

మధ్యభారత్ దక్కన్ నదుల వరదనివారణ సంఘం

కర్నూలు, నవంబరు 12: కేంద్ర జల విద్యుచ్ఛక్తి సంఘం క్రింద మధ్యభారత్ దక్కన్ నదుల వరద నివారణ పథకాన్ని ఈనెల మొదటితేదీన ఏర్పాటు చేసినట్లు పేడిక్కడి తెలిపింది. ప్రస్తుతం ఈవర్గ కార్యాలయం కొత్తఢిల్లీలో ఉన్నది. తర్వాలో ఇది హైదరాబాదుకు మార్చబడుతుందని అనుకుంటున్నారు. సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ కె. బి. కుశలానీ అజమాయిషీ క్రింద ఈవర్గం పనిచేస్తుంది.

నర్మద, తపతి, గోదావరి, కృష్ణా నదుల వరదల నివారణకొరకు ఈవర్గం పనిచేస్తుంది. కృష్ణానదిపనుకు శ్రీ వి. నాగరాజుగారు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా నియమించబడ్డారు.

శ్రీ కుశలానీ, శ్రీ నాగరాజు రాష్ట్ర నీటిపారుదల ఇంజనీరితో సంప్రతించటానికి వచ్చి ప్రస్తుతం ఇక్కడఉన్నారు. ఇటీవల వచ్చిన ఈ వార్త భారతదేశపు నదుల పిదప సంపత్తి నెహ్రూ ఈవర్గాలను, ఒక కేంద్ర బోర్డును ఏర్పాటుచేయాలని సూచించారు; అవసరమైతే ఇని ఏర్పడితాయి. (పి. టి. ఐ)

కళాశాలల్లో విద్యార్థులకు సైనిక శిక్షణ

గుంటూరు, కాకినాడ కళాశాలల్లో ఎన్.సి.సి. స్త్రీల దళాలు: ప్రభుత్వం మంజూరు

గుంటూరు, నవంబరు 10: ఇక్కడ ఉన్న ప్రభుత్వ స్త్రీల కళాశాలలో నేషనల్ కాడెట్ కోరు సీనియర్ డివిజన్ మహిళాదళం ఏర్పాటుచేయటానికి ఆంధ్రప్రభుత్వం మంజూరుచేసిందనీ ఇటువంటిదే మరొకదళం కాకినాడలోని పి. ఆర్. జి. కళాశాలలోకూడా నెలకొల్పబడుతుందనీ తెలుస్తున్నది.

మద్రాసు సర్కిల్ హెడ్ క్వార్టర్సుకు చెందిన మేజర్ యస్. యన్. పాగల్, ఆంధ్ర విశ్వవిద్యాలయ హెడ్ క్వార్టర్స్ పటాలంకు చెందిన మేజర్ యం. వాయరుగారలు నేడు ఇక్కడికి వచ్చి, హిందూ, క్రైస్తవ కళాశాలలలోని ఎన్. సి. సి. దళాలను, హిందూ కళాశాల ఉన్నత పాఠశాలలోని జూనియర్ డివిజన్‌ను, యు. యల్. సి. యం. ఉన్నత పాఠశాలలోని సహాయ కాడెట్ దళాన్ని పరీక్షించారు.

మేజర్ వాయర్ ఒక పత్రికావిలేఖరితో ప్రసంగిస్తూ సానిక ప్రభుత్వ స్త్రీల కళాశాల అధ్యాపకవర్గంలోని ఘురువులు ప్రస్తుతం ఢిల్లీలో శిక్షణ పొందుతున్నట్లు వారు డిశెంబరు నెలలో తిరిగివచ్చి కళాశాలలో 60 మంది విద్యార్థినులతో ఒకదళాన్ని ఏర్పాటు చేయగలరని ఇలాగే కాకినాడనుంచి వల్లిన మరొకఅధ్యాపకురాలు తిరిగివచ్చి అక్కడి 30 మందితో ఒకదళం ఏర్పాటుచేయగలరని తెలిపారు.

నామరకోట బోర్డు ఉన్నత పాఠశాలలో కాకినాడ పి. ఆర్. జి. కళాశాల ఉన్నత పాఠశాలలో కాకినాడలోనే యం. యస్. యన్. ఉన్నత పాఠశాలలోను జూనియర్ డివిజన్ నాకాదళాలు యేర్పాటుచేసినట్లు కూడా మేజరు వాయరు తెలియబరిచారు. నెల్లూరు, కర్నూలు, విశాఖపట్నాలలో అన్ని దళాలు ఉంటాయి.

కాకినాడ ప్రభుత్వ యింజనీరింగు కళాశాలలో ఇంజనీరింగు విభాగం, వాల్తేరు వైద్యకళాశాలలో వైద్యవిభాగం ఏలూరు కళాశాల, విజయవాడ లయోలా కళాశాల, యు. ఎస్. ఆర్. కళాశాల, తెనాలి కళాశాల, బందరు హిందూ కళాశాలలలో పదాతిదళాలు నెలకొల్పబడతాయని కూడా ఆయన చెప్పారు.

సానిక కళాశాలలు, ఉన్నతపాఠశాలలోని ఎన్. సి. సి. అధికారులు పిరి ఇరువురిని కలుసుకొని చర్చించారు.

ప్రభుత్వ స్త్రీల కళాశాలలో చేటి పాయంత్రం జరిగిన పెరేడును మేజరు పణాయి, మేజరు వాయరుగారలు తిలకించారు. తరువాతి ప్రభుత్వ స్త్రీల కళాశాల ప్రిన్సిపాలు శ్రీమతి అమృణి యమ్మగారితో మహిళాదళం ఏర్పాటు గురించి చర్చించారు. (స్వ. వి.)

ప్రజాపార్టీలో విభేదాలకు స్వస్తి

కార్యదర్శి రామకృష్ణారెడ్డి గారి ప్రకటన

కర్నూలు, నవంబరు 12: ఆంధ్ర ప్రజాపార్టీ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు, కార్యదర్శి శ్రీ బి. రామకృష్ణారెడ్డి గారు ఈనెల 22వ తేదీన గుంటూరులో పార్టీ సమావేశం ఏర్పాటుచేస్తూ సంయుక్త ప్రకటన చేశారు.

శ్రీ రామకృష్ణారెడ్డిగారు నేడు ఒక ప్రకటనచేస్తూ తమకు అధ్యక్షులు శ్రీ విశ్వనాథంగారికి ఇక ఆభిప్రాయ భేదాలు ఏమీలేవని తెలియపరిచారు.

అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటుచేసినందుకు పార్టీనుంచి రెడ్డిగారిని బహిష్కరించటం జరిగింది. తరువాత శ్రీ రెడ్డిగారు శ్రీ విశ్వనాథంగారు వేరువేరు సమావేశాలు ఏర్పాటు చేస్తూ ప్రకటించారు. శ్రీ రామకృష్ణారెడ్డిగారు నవంబరు 28న విజయవాడలో సర్వసభ్య సమావేశం జరుగుతుందని శ్రీ విశ్వనాథంగారు, కార్యవర్గం, పార్టీసభ్యులు, అడ్‌హాక్ సంఘాలవారు రాజమండ్రిలో నవంబరు 15వ సమావేశం కావాలని ప్రకటించారు.

శ్రీ రెడ్డి చేటి ప్రకటనలో తాను ఏర్పాటుచేసిన సమావేశం రద్దుచేసినట్లు అధ్యక్షులతో నవంబరు 22వ గుంటూరులో సమావేశ సమస్తున్నట్లు తెలిపారు. పి. టి. ఐ.

పశ్చిమగోదావరి కృష్ణా జిల్లాల ఎస్టేట్లు

కర్నూలు, నవంబరు 12: పశ్చిమగోదావరి కృష్ణాజిల్లాలలోని ఎస్టేట్లను విశాఖపట్టణం ఎస్టేటు రద్దు న్యాయస్థానం అధికార పరిమితి క్రిందనుంచి చిత్తూరు న్యాయస్థానం క్రిందికి మార్చారు.

పెలమూరు పంచాయతీ ఆరు నెలలపాటు రద్దు

కర్నూలు, నవంబరు 12: పశ్చిమగోదావరి జిల్లా తణుకు తాలూకాలోని పెలమూరు పంచాయతీ బోర్డును నిన్నటమంచి ఆరునెలపాటు రద్దుచేస్తూ సానిక సంస్థల ఇన్‌స్పెక్టరు ఉత్తరువు జారీచేశారు.

15 గంటల సేపు నిర్విరామ సమావేశం

ఏకబిగిని 10 బిల్లుల పంజాబ్ శాసనసభ ఆమోదం

చండీగఢ్, నవంబరు 13: ఆరేండ్లాలో ఉన్న అంశాన్నిఆధారపరిచేలా నియుక్తం పంజాబ్ విధానసభ నిన్న సమ్యాహ్నం 12వ తేదీ రెండు గంటల నుండి ఇవాళ ఉదయం 5 20 గంటల వరకూ మొత్తం 15 గంటల 20 నిముషాలసేపు నిర్విరామంగా సమావేశం జరిపి మొత్తం పదిబిల్లులు ఆమోదించింది.

అనేక అంశాలపై ప్రతిపక్షానికి ప్రభుత్వపక్షానికీతీవ్రస్థాయిలో వాగ్వాదాలు జరిగాయి. ప్రతిపక్ష సభ్యులు నాలుగుసార్లు నిరసన ప్రకటిస్తూ సభనుండి బయటకు వెళ్లిపోయారు. పదికొండుసార్లు ఓటింగుజరిగింది. పి. టి. ఐ

దీపావళి ప్రమాద మరణం

కర్నూలు, నవంబరు 12: ఈ నెల 7వ తేదీన శ్రీమతి పంగుబాయ్ అనే ఆమె టపాసులు కొల్చుతుండగా ఆమె చీరకు నిప్పు అంటుకొని బళ్ళంలో కాలిపోయింది వెంటనే ఆమెను ఆస్పత్రిలో చేర్పించారు. కాని గాయాలు తీవ్రమైన వయిబందున 10వ తేదీ మధ్యాహ్నం ఆమె మరణించింది.

తిరుపతి చెరువులో యువకుని దుర్మరణం

తిరుపతి, నవంబరు 12: మైసూరు వాస్తవ్యుడైన గన్నసింగ్ కుమారుడు పద్మనాభసింగ్ అను 18 యేళ్ళ యువకుడు యిక్కడి చెరువులో ప్రమాదవశాత్తు పడి మరణించాడు.

శవ పంచాయతి జరిపి, ప్రమాదవశాత్తు మరణం సంభవించినట్లు నిర్ధారించారు. శవాన్ని పెంపుడు తల్లికి అప్పగించారు. (స్వ. వి.)

అప్పికట్లలో అగ్నిప్రమాదం

బాపట్ల, నవంబరు 12: ఈ తాలూకాలోని అప్పికట్ల గ్రామంలో ఈనెల 7వ తేదీ రాత్రి అగ్నిప్రమాదం సంభవించి ఐదుకుటుంబాల జాతుల విద్యార్థి హాస్టలు, హైస్కూలు తాలూకు ఒక పాక దగ్ధమైపోయినట్లు తెలియవచ్చింది. అగ్నిప్రమాద కారణ మేమిటో తెలియదేశారు.

నర్సారావుపేటలో నీటి కొళాయిలు

నర్సారావుపేట, నవంబరు 12: ఈ పట్టణంలో ముప్పైప్రదేశాలకు నీటి కొళాయిలు యివ్వడానికి మొన్న చైర్మన్ అధ్యక్షతన జరిగిన పురపాలక సంఘ సమావేశంలో తీర్మానించారు.

బంగారు నగల అపహరణం

హోసపేట, నవంబరు 10: ఇద్దరు తుంగభద్రా డాంపద్ద సూపర్ వైజర్‌గా పని చేస్తున్న శ్రీ టి. యల్. దొరస్వామిగారి ఇంట్లో మొన్న పాయంత్రం ఎవరో ఇద్దరు వ్యక్తులు అయుధాలతో ప్రవేశించి కొన్ని వేల రూపాయలు విలువ చేసే బంగారు నగలను ఎత్తుకొనిపోయినట్లు కొన్నిపట్టుబట్టాలను కొల్చివేసినట్లు తెలుస్తున్నది. ఈ సమయంలో సూపర్ వైజరుగారు ఇంటివద్ద లేరు. పనివానిని ఆ వ్యక్తులు నోట గుడేలు తురిమి కట్టి పడవేసినట్లు కూడా తెలుస్తున్నది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మొన్న రాత్రి ఇక్కడ ప్రసిద్ధ దేవాలయమైన హోసూరమ్మ దేవాలయంలో దేవి అలంకారపు కర్ణకుండలాలు అదృశ్యమైనాయి. స్వ. వి.

డా. డి. గోవిందరెడ్డిగారు

కర్నూలు, నవంబరు 12: ఆంధ్ర వైద్యకళాశాల ప్రిన్సిపాలు శ్రీ డి. గోవింద రెడ్డిగారు ఆంధ్ర విశ్వవిద్యాలయం "ఫాకల్టీ ఆఫ్ మెడిసిన్" అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు. ఈపదవి కాలం మూడేళ్లు.

బందరు వాస్తవ్యురాలి ఖూనీకేసు

ముద్దాయిలపై చార్జిషీటు దాఖలు

బందరు, నవంబరు 12: మద్రాసు తండియార్‌పేట ప్రేమ్ ఖూనీకేసులో, ముద్దాయిలపై పోలీసువారు 9వ తేదీన బందరు సీనియర్ సబ్ మేజస్ట్రేటు కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు.

[బందరు ఘతుల్లాబాద్ వాస్తవ్యురాలగు దేవి సుబ్బమ్మను ఖూనీచేసి, ఒక ట్రంకులో ఉంచి మద్రాసువెళ్లే రైలు బండిలో పెట్టడం అట్రంకు మద్రాసు తండియార్‌పేట స్టేషన్‌లో బయటపడడం పాఠకులకు విదితమే.]

ఈ చార్జిషీటులో ముద్దాయిలుగా చేర్పబడినవారు ఘంటసాల పూర్ణచంద్రరావు, మావులూరి పాండురంగారావు, చేతిపూడి వంకాయమ్మ వీరందరు ప్రానిక సబ్ జైలులో రిమాండులోనున్నారు.

వైద్యోపన్ తరఫున 70 మంది సాక్షులున్నట్లు తెలిసినది.

పాథలాజికల్ పరీక్షకు ప్రేలి ముద్రల గుర్తు నిర్ణయించే అధికారి మొదలుగువారి రిపోర్టులు చేరగానే విచారణ ప్రారంభమవుతుంది. హత్యగావింపబడిన దేవి సుబ్బమ్మ తాలూకు ఆభరణములన్నీ పోలీసువారు పట్టుకొన్నారు. (స్వ. వి.)

కొక్కిరాపల్లిలో అగ్నిప్రమాదం

50 ఇళ్లుపరశురామ ప్రీతి

యలమంచిలి, నవంబరు 11: ఇక్కడికి 12 మైళ్ళ దూరమునగల కొక్కిరాపల్లి గ్రామములో 9 తేదీని ప్రమాద వశమున నిప్పు అంటుకొని 50 యిండ్లు పైగా కాలిపోయినవి. ప్రాణ నష్టము లేదుగాని ఆస్తి నష్టము విస్తారముగాగలదు.

విజయవాడ కళాశాల విద్యార్థి దుర్మరణం

విజయవాడ, నవంబరు 12: స్థానిక యస్. ఆర్. ఆర్. అండ్ సి. వి. ఆర్. కళాశాల ఇంటర్మీడియటు విద్యార్థి గానుగపాటి వెంకటేశ్వరరావు నిన్న మధ్యాహ్నం నాగార్జునకొండ దగ్గర కృష్ణలో స్నానం చేస్తూ ప్రమాద వశాత్తు కాలు జారిపడి మరణించాడు. స్థానిక కళాశాల విద్యార్థుల బృందం నాగార్జునకొండ చూడడానికి వెళ్లారు.

వెంకటేశ్వరరావు మరణానికి తీవ్ర సూచకంగా ఈ రోజు కళాశాల మూసివేయబడింది. కళాశాల విద్యార్థుల పథిలో సంతాపం వెల్లడిస్తూ పలువురు ప్రసంగించారు. (స్వ. వి.)

నందివెలుగు సహకార యూనియన్ ఎన్నికలు

తెనాలి, నవంబరు 10: ఈ తాలూకా నందివెలుగు కోఆపరేటివ్ యూనియన్ కార్య వర్గమునకు ఈ క్రింది వారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

అధ్యక్షులు శ్రీ చల్లపల్లి ఆదెయ్య ప్రధాన కార్యదర్శి శ్రీ మానూరి సీతారామరావు కోశాధికారి శ్రీ మారిశెట్టి సుబ్బారావు సభ్యులు గోపరాజు వరశంకరావు గొగినేని వెంకట కృష్ణయ్యగార్లు.

గుంటూరుజిల్లాలో కాంగ్రెసు ఎన్నికలు

చాలా స్థానాలకు పోటీ నివారణ

ప్రదేశకాంగ్రెసు అధ్యక్షుని కృషి ఫలితం

తెనాలి, నవంబరు 13: ఆదివారం కాంగ్రెసు మహాసభకు గుంటూరుజిల్లానుండి జరుగనున్న కాంగ్రెసు ప్రతినిధుల ఎన్నికలలో పోటీ నివారించేందుకు ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తెన్నేటి గోపాలరెడ్డిగారు నిన్న యిక్కడికి వచ్చారు.

కాంగ్రెసు కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో శ్రీ గోపాలరెడ్డిగారు ప్రసంగిస్తూ, త్వరలో ఎన్నికలు రానున్నవి గనుక కాంగ్రెసు వర్గాలలో ఐకమత్యం చాలా అవసరమని విజ్ఞప్తిచేశారు. గుంటూరు జిల్లాలో 26 స్థానాలకు కాంగ్రెసు ప్రతినిధులు ఎన్నికలవాల్సి ఉన్నది. వీటిలో 5 స్థానాలకు తప్ప, తతిమ్మా స్థానాలన్నింటికి పోటీ నివారించబడింది. గుంటూరులో 20వ తేదీన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం జరుగనుండుటచేత మిగతా స్థానాలకు గూడా పోటీ తప్పకపోవునని అనుకొంటున్నారు. గుంటూరుజిల్లాలో పోటీ ఉన్న స్థానాలకు ఎన్నికలు ఒక వారంరోజులు వాయిదా పడినవి.

డా. కోటారెడ్డిగారు

కర్నూలు, నవంబరు 12: ఆంధ్ర వైద్యకళాశాల ప్రిన్సిపాలు శ్రీ డి. గోవింద రెడ్డిగారు ఆంధ్ర విశ్వవిద్యాలయం "ఫాకల్టీ ఆఫ్ మెడిసిన్" అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు. ఈపదవి కాలం మూడేళ్లు.

హైదరాబాదు సివిల్ సప్లయిలశాఖకు వచ్చే నెలాఖరున ఉద్వాసన

మొత్తం 3 వేలమంది ఉద్యోగులను తొలగిస్తూ 2 నెలల నోటీసు జారీ

హైదరాబాదు, నవంబరు 13: దాదాపు పదేళ్లుగా ఉంటున్న హైదరాబాదు సివిల్ సప్లయిశాఖ ఇంచుమించు ఈ సంవత్సరాంతానికి పూర్తిగా ఎత్తివేయబడుతుంది. రేపూరమి 3000 మందికి ఉద్యోగాలు పోతాయి. అందులో గజెటెడ్ ఉద్యోగులు గూడ ఉన్నారు. అందరికీ నిన్న నోటీసులు రెండు నెలల నోటీసులు ఇచ్చారు.

రెండవ ప్రపంచ యుద్ధం వేళలో ఏర్పాటు చేయబడిన సహకార వాణిజ్య కార్పొరేషన్ పోలీసు చర్యకు పిమ్మట సివిల్ సప్లయిశాఖగా రూపొందింపబడింది. ఆ సంధి కాలంలో కొంతమందిని తీసివేశారు. అపార పరిస్థితి బాగుపడి, కంట్రోళ్లు రద్దు నింగు తీసివేయడంతో నూటికి నలభై మంది ఉద్యోగులను తదితర ప్రభుత్వ శాఖలలోకి తీసుకొన్నారు. మిగిలిన వారిలో 215 మందినిమాత్రం సివిల్ సప్లయి కమిషనరు సర్వీసుకుంపికి తీస